



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 354 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ ఆదివారం 25 ఆగస్టు 2024 పేజీలు : 12 వెల : 2/-




# ఆరోగ్య ధీమా.. అందరికీ బీమా

**ఆరోగ్య ధీమా.. అందరికీ బీమా... 5 కోట్ల మందికీ రూ.25 లక్షల చొప్పున!**
**'హైబ్రిడ్' విధానానికి సీఎం సానుకూలం.. బీమా సంస్థల ప్రతినిధులతో ఆరోగ్యశాఖ చర్చలు**
**వివిధ రాష్ట్రాల్లో అమలు తీరుపై మరింత కసరత్తు.. రూ.2.5 లక్షల వరకూ బీమా సంస్థల ద్వారా వైద్యం**
**ఆ మొత్తం దాటితే ఎన్టీఆర్ ట్రస్టు పరిధిలోకి.. ఏపీఎల్ జనాభాకూ బీమా సదుపాయం**
**వీరివరకు ఎక్కువ ప్రీమియం చెల్లించనున్న సర్కారు!**
**మరికొంత వారే కంపెనీలకు చెల్లించేలా ఏర్పాటు?.. ఉద్యోగులు, పెన్షనర్లకూ బీమా కార్డులు**

*రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజలకూ రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పించాలన్న హామీ అమలు దిశగా ప్రభుత్వం వేగం పెంచింది. హైబ్రిడ్ విధానం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఆమోదం తెలిపారు. అయితే వివిధ రాష్ట్రాల్లోను, అంతర్జాతీయంగా ఎక్కడ మంచి బీమా అమలవుతోంది.. అక్కడి పరిస్థితులపై కూడా అధ్యయనం చేయాలని ఆదేశించారు. దీంతో అధికారులు మరింత లోతుగా కసరత్తు చేస్తున్నారు.*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వివిధ రాష్ట్రాలు, దేశాల్లో అమలవుతున్న ఆరోగ్య బీమా విధానాలను పరిశీలించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు హైబ్రిడ్ విధానంలో ప్రజలకు బీమా సౌకర్యం కల్పించాలని సూచించారు. బీమా కంపెనీలతోనూ అనేక సమావేశాల తర్వాత మొత్తం 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలకూ హైబ్రిడ్ విధానంలో ఆరోగ్య బీమా అమలు చేస్తే బాగుంటుందని సీఎం చంద్రబాబుకు తెలియజేశారు. ఆయన కూడా సూత్రప్రాయంగా సరేనన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.43 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీరంతా ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా వైద్యం పొందుతున్నారు. వీరు కాకుండా ఉద్యోగులు, పెన్షనర్లు, దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న (ఏపీఎల్) ప్రజలు కలిపి 8.13 లక్షల మంది ఉన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆరోగ్యబీమా లేకుండా ఉండకూడదన్నదే టీడీపీ మిగతా 2లో..

### ఆరోగ్యశ్రీలో కీలక మార్పులు

ఏపీలో ఆరోగ్య శ్రీ అమల్లో మార్పుల దిశగా కసరత్తు జరుగుతోంది. హైబ్రిడ్ విధానంలో ఆరోగ్య సేవలు అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందు కోసం బీమా సౌకర్యం అందుబాటులోకి తెచ్చేందుకు ప్రతిపాదన లు సిద్ధం అయ్యాయి. సీఎం చంద్రబాబు సూత్రప్రాయంగా వీటికి ఆమోదం తెలిపారు. మరింత లోతుగా అధ్యయనం చేసిన తరువాత అధికారికంగా ఆమోద ముద్ర లభించనుంది. 2.50 లక్షల వరకు భీమా కంపెనీలు..ఆ పైన మిగతా 2లో..

## పింఛనుకు కొత్త పథకం

**కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏకీకృత పింఛను**



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** ఏకీకృత (యూనిఫైడ్) పింఛన్ పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీని వల్ల పదవీ విరమణ పొందే ఉద్యోగులకు ఇప్పుడు లభిస్తున్న ప్రయోజనాల కంటే.. ఏకీకృత పింఛన్ పథకం(యూపీఎస్)లో మరింత లబ్ధి చేకూరనుంది. రాష్ట్రాలు కూడా ఈ విధానాన్ని అమలు చేయాలని కేంద్రం కోరింది. శనివారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతోపాటు.. బయోఈ-3 విధానానికి క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. శాస్త్రసాంకేతిక రంగాల్లో మూడు వేర్వేరు పథకాలను కలిపి.. విజ్ఞాన్ ధార పథకంగా అమలు చేయాలని నిర్ణయించింది. క్యాబినెట్ భేటీ తర్వాత ఏర్పాటు చేసిన మిగతా 2లో..

## 30న వన మహోత్సవం

**ప్రజలు, యువత భాగస్వామ్యంతో నిర్వహించాలి**
**11 నగర వనాల అభివృద్ధికి కేంద్ర నిధులు: పవన్**




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ముఖ్యంగా యువత భాగస్వామ్యం ఉండాలని ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ నిర్దేశించారు. ప్రతి గ్రామం, పట్టణం, నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేడుకలా చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలతో పాటు, అన్ని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, ఆధ్యాత్మిక సంస్థలు పాల్పంచుకునేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే నగరవనాలపై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. శనివారం ఆయన అటవీశాఖ అధికారులతో నగర వనాల పనులపై చర్చించారు. రాష్ట్రంలో 11 నగర వనాల అభివృద్ధికి కేంద్రం నిధుల మంజూరుకు ఆమోదం తెలిపిందని వెల్లడించారు. వీటిలో శ్రీకాకుళం జిల్లా వెలగాడ, విజయనగరం జిల్లా నెల్లిమర్ల, కర్నూలులో గార్గేయపురం, కడప, చిత్తూరు డెయిరీ నగరవనం, చిత్తూరు జిల్లా కలిగిరికొండ, శ్రీకాళహస్తిలో కైలాసగిరి, తాడేపల్లిగూడెంలోని ప్రకాశరావుపాలెం నగరవనాలతోపాటు, పెనుగొండలో శ్రీకృష్ణదేవరాయకోట ఎకోపార్క్, కదిరిలో బత్రేపల్లి వాటర్ ఫాల్స్ ఎకో పార్క్, పలాసలో కాశీబుగ్గ నగరవనం, విశాఖపట్నంలో ఈస్టర్న్ ఘాట్ బయోడైవర్సిటీ నగరవనాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## అమరావతిలో 4 మెగా పార్కులు

**500 ఎకరాల్లో వాటర్ లేక్స్: మంత్రి నారాయణ**

### రాజధానిలో నర్సరీలు, పార్కుల పనుల పరిశీలన



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజధాని అమరావతిలో ఆహ్లాదకరమైన ఉద్యానవనాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పి.నారాయణ తెలిపారు. రాజ?ధానికి వచ్చేవారికి ఆహ్లాదాన్ని పంచేందుకు బ్లూ, గ్రీన్ కాన్సెప్టతో పర్యాటక ప్రాజెక్టులను చేపట్టే దిశగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. శనివారం ఆయన, అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) సీఎండీ లక్ష్మీపార్థసార?థి భాస్కర్.. ఏడీసీ అభివృద్ధి చేసిన వెంకటపాలెం నర్సరీ, శాఖమూరు సెంట్రల్ పార్కులను పరిశీలించారు. మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. రాజధానిలో 4 పెద్ద పార్కులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రానున్న ఆరు నెలల్లో వీటిని అందుబాటులోకి తెస్తామని చెప్పారు. శాఖమూరులో 300 ఎకరాల్లో సెంట్రల్ పార్కును అభివృద్ధి చేస్తున్నామన్నారు. నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్(లండన్), సింగపూర్‌కు చెందిన నిష్ణాతులతో అమరావతి మిగతా 2లో..

## సచివాలయాల భవిష్యత్ ఏంటి




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** సచివాలయాల విధులు ఏంటి. భవిష్యత్ ఎలా ఉంటుంది. ఏపీలో కూటమి ప్రభుత్వం వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలతో ఈ చర్చ మొదలైంది. జగన్ హయాంలో ఏర్పాటైన సచివాలయాలు..వాలంటీర్ల వ్యవస్థ పైన ప్రభుత్వం ఆచి తూచి వ్యవహరిస్తోంది. రెండు వ్యవస్థలను కొనసాగిస్తూనే మార్పులు చేస్తామని చెబుతోంది. అయితే, ఇప్పుడు కీలకమైన సంక్షేమ పథకాల నిర్వహణ బాధ్యతల నుంచి సచివాలయాలను తప్పించేలా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల నిర్వహణ..పంపిణీ పూర్తిగా సచివాలయ - వాలంటీర్ల పరిధిలో నిర్వహించేవారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వాలంటీర్ల సేవల ట్కన ఇంకా పూర్తి నిర్ణయం చేయలేదు. రెండు నెలలుగా వారికి జీతాలు లేవు. ఇక,సచివాలయ ఉద్యోగుల బాధ్యతల్లోనూ మార్పులు చేస్తుంది. ఇప్పటి వరకు సచివాలయాలు పర్యవేక్షించిన సంక్షేమ పథకాల నిర్వహణను ఇక నుంచి ఆర్టీజీఎస్ కు అప్పగించాలని ప్రభుత్వం భావిస్తోంది. 2014-19 కాలంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ఆర్టీజీసీఎస్ వ్యవస్థ తీసుకొచ్చారు. రాష్ట్రంలోనీ ప్రతీ ప్రాంతంతోనూ ఈ వ్యవస్థ అనుసంధానం అయి ఉంది. క్షేత్ర స్థాయిలో విపత్తుల నుంచి సాయం వరకు ఎప్పటికప్పుడు సమాచారం మిగతా 2లో..

## ఇసుక అక్రమాలపై కొరడా!




**ఒంగోలు(క్రైం), విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ హయాంలో జరిగిన ఇసుక అక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యంగా జేపీ వెంచర్స్ సంస్థ అక్రమాలను వెలికి తీయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ఒంగోలులోని ప్రకాశం జిల్లా గనుల శాఖ కార్యాలయంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన తనిఖీల్లో గత ఐదేళ్లలో జిల్లాలో జరిగిన ఇసుక రీచ్‌ల కేటాయింపులు, ఇతరత్రా కీలక అంశాలపై ఆరా తీశారు. ముఖ్యంగా మిగతా 2లో..

## అటకెక్కిన 'ఫిష్ ఆంధ్ర'




**నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికే 'ఫిష్ ఆంధ్ర' అంటూ డప్పు కొట్టిన వైసీపీ ప్రభుత్వం..**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికే 'ఫిష్ ఆంధ్ర' అంటూ డప్పు కొట్టిన వైసీపీ ప్రభుత్వం... ఆచరణలో భారీ అవినీతికి తెరతీసింది. వైసీపీ పార్టీ రంగులతో, ప్రచార ఆర్భాటంతో ఆరంభమైన 2,300 యూని ట్లలో చాలా వరకూ మూతపడ్డాయి. లబ్ధిదారులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు రూ.లక్షల్లో నష్టపోయారు. టీడీపీ ప్రభుత్వం మిగతా 2లో..

## ఏటీఎంలే టార్గెట్.. దాదాపు కోటి నగదు మాయం



**అనంతపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** సులువుగా దొంగతనాలు చేసేందుకు అనువుగా ఉన్న ఏటీఎం కేంద్రాలే టార్గె ట్. అర్ధరాత్రి 2 నుంచి తెల్లవారు జామున 4 గంటల మధ్యలో వస్తారు. ముఖాలకు ముసుగులు ధరించి గ్యాస్ కట్టర్‌తో మిష న్‌ను కట్ చేసి చోరీ చేస్తారు. ఇలా అనం తపురం, చిత్తూరు జిల్లాలతో పాటు కర్ణాటకలో దాదాపు రూ.కోటి దోచుకున్నా రు. చివరకు అనంతపురం జిల్లా పోలీసులు శనివారం ఈ ముఠాను అరెస్ట్ చేశారు. హరియాణాకు చెందిన 12 మంది దొంగల ముఠాలో పోలీసులు ఐదుగుర్ని అరెస్ట్ చేయగా, మరో ఏడుగురు పరారీలో ఉన్నారు. దొంగల నుంచి 2 లక్షల నగదు మాత్రమే రికవరీ చేశారు. ఈ ముఠాను పట్టుకునేందుకు అనంతపురం నగరంలోని నాలుగు పోలీస్‌స్టేషన్ల మిగతా 2లో..

## జమ్మూ కాశ్మీర్ ఎన్నికలకు పీడీపీ మ్యానిఫెస్టో రిలీజ్

**కాంగ్రెస్, అబ్దుల్లాలకు ముఫ్తీ ఆఫర్..!**



**జమ్మూకాశ్మీర్ :** జమ్మూకాశ్మీర్‌లో మూడు విడతలుగా జరిగే అసెంబ్లీ ఎన్నికలకు అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఇదే క్రమంలో పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ అధినేత్రి, మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ కూడా తమ మ్యానిఫెస్టోను ఇవాళ విడుదల చేశారు. ఈ సందర్భంగా తమ రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలకు ఓ ఆఫర్ కూడా ఇచ్చారు. తన అజెండాతో పోటీ మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## అందరికీ బీమా

కూటమి ప్రభుత్వ లక్ష్యం. 1.60 కోట్ల కుటుంబాలకు రూ.25 లక్షల బీమాను కచ్చితంగా అమలు చేయాలంటే ఆర్థికంగా చాలా బారం పడుతుంది. దాదాపు రూ.10-12 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వంపై భారం లేకుండా ప్రజలందరికీ రూ.25 లక్షల బీమా సౌకర్యం కల్పించడమే హైబ్రిడ్ విధానం. ప్రస్తుతం రాష్ట్రంలో సగటున ఏడాదికి 13 నుంచి 15 లక్షల మంది మాత్రమే వివిధ సమస్యల నిమిత్తం ఆస్పత్రులకు వెళ్తున్నారు. అందులోనూ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా వైద్యం పొందే వారిలో 95 శాతం మందికి రూ.2.50 లక్షల లోపే ఖర్చవుతోంది. మిగిలినవారిలో 3 శాతం మందికి రూ.5 లక్షల్లోపు, 2 శాతం మందికి రూ.15 లక్షల లోపు మాత్రమే వ్యయమవుతోందని అంచనా. దీని ఆధారంగా ఆరోగ్యశాఖ అధికారులు కొన్ని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. 1.60 కోట్ల కుటుంబాలకు రూ.2.50 లక్షల ఖర్చు వరకూ ప్రభుత్వమే బీమా కంపెనీలకు ప్రీమియం చెల్లిస్తుంది. ఖర్చు రూ.2.50 లక్షలు దాటితే రూ.25 లక్షల వరకూ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా వైద్యం అందిస్తుంది. అంటే ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రతి కుటుంబానికీ ఇన్సూరెన్స్ కార్డు ఇస్తుంది. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు కార్డును కూడా వారు కలిగి ఉంటారు. దీనివల్ల ప్రజలందరికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా ఉండడంతో పాటు ప్రభుత్వంపై ఆర్థికంగా భారం కూడా తగ్గుతుంది. ఆరోగ్య బీమా నిమిత్తం సర్కారు ఏడాదికి రూ.2,500 కోట్లు ఖర్చు పెడితే సరిపోతుంది. ప్రస్తుతం ట్రస్టు ద్వారా ఇంతే మొత్తాన్ని నెట్వర్క్ ఆస్పత్రులకు ఖర్చు చేస్తోంది.

ఉద్యోగులకు ప్రత్యేక సౌకర్యం..

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఈహెచ్ఎస్ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం వల్ల చాలా మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నెలా ప్రభుత్వం ప్రీమియం చెల్లిస్తున్నా వారి సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని వైద్యం చేయించుకుంటున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న 5.14 లక్షల మంది ఉద్యోగులు, 2.99 లక్షల మంది పెన్షనర్లు ఆరోగ్య బీమా పరిధిలోకి వస్తారు. ప్రభుత్వం వీరికి కూడా బీమా కార్డులు అందిస్తుంది. ఉద్యోగులకు మెరుగైన సౌకర్యాలు ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. వైద్యం సమయంలో వీరికి ప్రత్యేక రూం సౌకర్యం ఉండేలా, హైస్కెలిబిటీ మందులు వాడేలా, శస్త్రచికిత్సల సంఖ్య కూడా ఎక్కువ ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

బీమా పరిధిలోకి ఏపీఎల్

ప్రభుత్వ ఆరోగ్య బీమా పరిధిలోకి రాష్ట్రంలో 8.6 లక్షల ఏపీఎల్ జనాభా కూడా రానుంది. వీరంతా దాదాపు ప్రైవేటు ఆరోగ్య బీమాలు కలిగి ఉన్నారు. అయినా సరే ప్రభుత్వం వారికి కూడా ప్రీమియం చెల్లించి, రూ.25 లక్షల వరకూ బీమా కల్పించనుంది. అయితే 8.6 లక్షల మందికీ రూ.2.50 లక్షల వరకే బీమా సంస్థ భరిస్తుంది. మిగిలిన రూ.22.50 లక్షల బీమాకు ఎవరు భరోసా కల్పించాలన్న దానిపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందుకు 2-3 మార్గాలు ఆలోచించారు. ఏపీఎల్ కుటుంబాల వరకూ ప్రభుత్వం చెల్లించే ప్రీమియంను కొంత పెంచాలని నిర్ణయించారు. వారు కూడా నేరుగా కొంత మొత్తాన్ని బీమా సంస్థలకు చెల్లించే విధంగా ఆలోచన చేస్తున్నారు. దీనిపై ఇంకా కసరత్తు నడుస్తోంది.

స్విట్జర్లాండ్ విధానం బెస్ట్

అంతర్జాతీయంగా స్విట్జర్లాండ్లో ఆరోగ్య బీమా పకడ్బందీగా అమలవుతోంది. ఆ దేశంలో నివసించే ఏ పౌరుడైనా కచ్చితంగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి. అక్కడి ప్రభుత్వం ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తుంది. ఒక్కో కుటుంబానికి నెలకు రూ.30 వేల వరకూ ప్రీమియం చెల్లిస్తుంది. వైద్యం ఖర్చు ఎంతైనా ఇక బీమా కంపెనీదే బాధ్యత. రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు దీనిపై దృష్టి పెట్టారు. ఆ దేశంలో కొంత మందితో సంప్రదింపులు జరుపుతున్నారు. అక్కడి అమలు విధానంపై సీఎంకు త్వరలోనే నివేదిక ఇవ్వనున్నారు. మొత్తంగా ఆరోగ్య బీమా విషయంలో 80 శాతం పనులు పూర్తయ్యాయి. నిబంధనలు సిద్ధం చేశాక వాటికి ప్రభుత్వం ఆమోదం తెలిపితే అధికారులు టెండర్లకు వెళ్తారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే ప్రజలంతా ఆరోగ్య బీమా పరిధిలోకి వస్తారు.

## ఆరోగ్యశ్రీలో కీలక మార్పులు

భారం ఎన్టీఆర్ ట్రస్టు భరించనున్నాయి. ప్రస్తుతం అమలవుతున్న ఆరోగ్య శ్రీ స్థానంలో హైబ్రిడ్ ఆరోగ్య సేవలు అందించేలా అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే భీమా కంపెనీలతో ఆరోగ్య శాఖ అధికారులు చర్చలు జరిపారు. రాష్ట్రంలో హైబ్రిడ్ విధానంలో ఆరోగ్య సేవలు అందిస్తే బాగుంటుందని ముఖ్యమంత్రికి వివరించారు. సీఎం సైతం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో 1.43 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీరంతా ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా వైద్యం పొందుతున్నారు. వీరు కాకుండా ఉద్యోగులు, పెన్షనర్లు, దారిద్య్ర రేఖకు ఎగువన ఉన్న (ఏపీఎల్) ప్రజలు కలిపి 8.13 లక్షల మంది ఉన్నారు. 1.60 కోట్ల కుటుంబాలకు రూ.25 లక్షల బీమాను కచ్చితంగా అమలు చేయాలంటే ఆర్థికంగా చాలా బారం పడుతుంది. ఆరోగ్య శాఖ తాజా ప్రతిపాదనల మేరకు 1.60 కోట్ల కుటుంబాలకు రూ.2.50 లక్షల ఖర్చు వరకూ ప్రభుత్వమే బీమా కంపెనీలకు ప్రీమియం చెల్లిస్తుంది. ఖర్చు రూ.2.50 లక్షలు దాటితే రూ.25 లక్షల వరకూ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా వైద్యం అందిస్తుంది. అంటే ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రతి కుటుంబానికీ ఇన్సూరెన్స్ కార్డు ఇస్తుంది. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు కార్డును కూడా వారు కలిగి ఉంటారు. దీనివల్ల ప్రజలందరికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా ఉండడంతో పాటు ప్రభుత్వంపై ఆర్థికంగా భారం కూడా తగ్గుతుంది. ఆరోగ్య బీమా నిమిత్తం సర్కారు ఏడాదికి రూ.2,500 కోట్లు ఖర్చు పెడితే సరిపోతుంది. ప్రస్తుతం ట్రస్టు ద్వారా ఇంతే మొత్తాన్ని నెట్వర్క్ ఆస్పత్రులకు ఖర్చు చేస్తోంది.

ఆరోగ్య భీమా

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల కు ఈహెచ్ఎస్ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం వల్ల చాలా మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నెలా ప్రభుత్వం ప్రీమియం చెల్లిస్తున్నా వారి సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని వైద్యం చేయించుకుంటున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న 5.14 లక్షల మంది ఉద్యోగులు, 2.99 లక్షల మంది పెన్షనర్లు ఆరోగ్య బీమా పరిధిలోకి వస్తారు. ప్రభుత్వం వీరికి కూడా బీమా కార్డులు అందిస్తుంది. వైద్యం సమయంలో వీరికి ప్రాధాన్యత ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఏపీఎల్ కుటుంబాల వరకూ ప్రభుత్వం చెల్లించే ప్రీమియంను కొంత పెంచాలని నిర్ణయించారు. వారు కూడా నేరుగా కొంత మొత్తాన్ని బీమా సంస్థలకు చెల్లించే విధంగా ఆలోచన చేస్తున్నారు.

## కొత్త పథకం

విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్వినీవైష్ణవ్ వివరాలను వెల్లడించారు. యూపీఎస్ ద్వారా సుమారు 23 లక్షల మంది ఉద్యోగలకు లబ్ధి చేకూరుతుందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ విధానాన్ని అమలు చేస్తే.. లబ్ధిదారుల సంఖ్య 90 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పింఛన్ విధానాన్ని అమలు చేస్తామన్నారు. “ప్రస్తుతం పింఛన్ విధానాల బకాయిలు రూ.800 కోట్లుగా ఉన్నాయి. కొత్త పింఛన్ అమలుతో తొలి ఏడాది రూ.6,250 కోట్ల వరకు అదనంగా అవసరం ఉంటుంది. ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న జాతీయ పింఛన్ పథకం(ఎన్పీఎస్) నుంచి కొత్త పెన్షన్ స్కీమ్(యూపీఎస)కు మారేలా అవకాశం కల్పిస్తాం” అని ఆయన వివరించారు. ఇంతకు ముందే ఈ విధానం అమలుకు కసరత్తును ప్రారంభించామని, ఉద్యోగులు పలు అంశాలపై ఆందోళన వ్యక్తం చేస్తే.. ఆ మేరకు మార్పులు చేసి, అమల్లోకి తీసుకువస్తున్నామని చెప్పారు. ఈ అంశంపై అన్ని రాష్ట్రాల్లో 100కి పైగా సమావేశాలు నిర్వహించి, అన్నివర్గాలతో చర్చలు జరిపామన్నారు. ప్రభుత్వోద్యోగుల శ్రేయస్సు, సురక్షితమైన భవిష్యత్ కోసమే ఈ విధానాన్నితీసుకువచ్చినట్లు ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కొత్త పింఛన్ విధానం ఉద్యోగులకు గౌరవం, ఆర్థిక భద్రతను కల్పిస్తాయన్నారు. కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన ఏకీకృత పింఛన్ పథకం ఉద్యోగులకు పింఛన్ హామీని పెంచుతూ.. గ్రాట్యుటీ, ఇతర ప్రయోజనాలకు భరోసా ఇస్తోంది. ఆ వివరాలు.. పింఛన్కు భరోసా: కనీసం 25 సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసుకుని, రిటైర్ అయ్యేవారికి పదవీ విరమణకు ముందు 12 నెలలు తీసుకున్న బేసిక్ పే సగటులో 50% పింఛన్గా వస్తుంది. కనీసం 10 ఏళ్ల సర్వీసు పూర్తిచేసుకుని, రిటైర్ అయ్యేవారికి అనులోమానుపాతంలో పింఛన్ వస్తుంది. ఇది 25 ఏళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న వారితో పోలిస్తే.. తక్కువగా ఉంటుంది. అంటే.. పింఛన్ హామీ కనీసం రూ.10 వేలుగా ఉంటుంది. అఖిల భారత వినియోగదారుల ధరల సూచీ(ఏఐసీపీఐ-డబ్ల్యూ) ప్రకారం పింఛన్/కుటుంబ పింఛన్దారులకు కరువు ఉపశమనం లభిస్తుంది. రిటైర్ అయ్యాక.. గ్రాట్యుటీతోపాటు సత్వరం అదనపు లబ్ధి ఉంటుంది. దీన్ని సర్వీసులో ప్రతి ఆర్నెల్ల ప్రాతిపదికన లెక్కగడతారు. అంటే.. సర్వీసులో ఉండగా.. ప్రతి ఆర్నెల్లకు ఒక నెల జీతంంకరువు భత్యంలో పదో వంతు చొప్పున లెక్క కట్టి.. రిటైర్ అయిన వెంటనే ఆ మొత్తం ఇస్తారు. ఇది గ్రాట్యుటీకి అదనం.

బయోఈ-3 విధానంతో ప్రగతి

బయో ఉత్పాదక రంగాన్ని ప్రోత్సహించేలా బయోఈ-3 (బయోటెక్నాలజీ ఫర్ ఎకానమి, ఎన్విరాన్మెంట్, ఎంప్లాయ్మెంట్) విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బయో రంగంలో పరిశోధనలు, అభివృద్ధి, వ్యవస్థాపతకు ఈ విధానం దోహదపడుతుందని అశ్వినీవైష్ణవ్ వివరించారు. పారిశ్రామిక, ఐటీ విప్లవాల మాదిరిగా త్వరలో బయో విప్లవం రాబోతోందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల బయోటెక్నాలజీ, బయోసైన్స్ రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలున్నాయన్నారు. బయో కృత్రిమ మేధ(ఏఐ) హబ్లు, బయో ఉత్పాదక కేంద్రాలు, బయోఫౌండ్రీల ఏర్పాటుకు ఈ విధానం దోహదపడుతూ.. బయో రంగం వాణిజ్యీకరణకు వేగంగా అడుగులు పడతాయన్నారు. గ్రీన్ గ్రోత్ ద్వారా బయో ఎకానమి నమూనాలకు ప్రాధాన్యత లభిస్తుందని, ఈ విధానంతో భారతదేశ నైపుణ్య శ్రామికశక్తి విస్తరణను సులభతరం చేయడమే కాకుండా.. ఉద్యోగాల సృష్టికి దోహదపడుతుందని వివరించారు. “నెట్ జీరో కార్బన్ ఎకానమి, లైఫ్స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలను ఈ విధానం మరింత బలోపేతం చేస్తుంది. బయోఈ-3 విధానం ప్రపంచ సవాళ్లను ఎదుర్కొంటూ.. మరింత స్థిరమైన, వినూత్నమైన భవిష్యత్తుకు మార్గాన్ని సుగమం చేస్తుంది. వికసిత్ భారత్ కోసం బయో-విజన్ను నిర్దేశిస్తుంది. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఆహార భద్రత, మానవ ఆరోగ్యానికి సంబంధించిన క్లిష్టమైన సామాజిక సమస్యలకు పరిష్కారంగా ఈ విధానం ఉంటుంది. పారిశ్రామికీకరణలో పెట్టుబడులకు ఉపకరిస్తుంది” అని అశ్వినీవైష్ణవ్ వ్యాఖ్యానించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణలు, సాంకేతికాభివృద్ధి వంటి పథకాలను(మూడు గొడుగుల పథకాలు) ‘విజ్ఞాన్ ధార’ పేరుతో ఏకీకృత పథకంగా అమలు చేయాలని క్యాబినెట్ నిర్ణయించినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. సంబంధిత విభాగాలన్నింటినీ ఒకే గొడుగు కిందకి తీసుకురావడం వల్ల.. సమర్థంగా నిధుల వినియోగం, ఉప పథకాలు/కార్యక్రమాల మధ్య సమన్వయం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మూడు పథకాలకు 15 ఆర్థిక సంఘం(2021-22 నుంచి 2025-26 వరకు) రూ.10,579 కోట్లను ఖర్చు చేయాలని నిర్దేశించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

## 4 మెగా పార్కులు

మాస్టర్ ప్లాన్ రూపొందించామన్నారు. ‘అమరావతిలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలతో బ్లూ అండ్ గ్రీన్ మాస్టర్ ప్లాన్ను తయారు చేశాం. హైదరాబాద్ మహానగరాన్ని పచ్చదనంతో అద్భుతంగా తీర్చిదిద్దిన సీనియర్ అధికారికి ఈ ప్రాజెక్టుల అభివృద్ధి బాధ్యతలను అప్పగించాం. శాఖమూరు, అనంతవరం, నీరుకొండ ప్రాంతాల్లో సుందరమైన రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టి పర్యాటక కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతాం. శాఖమూరు సెంట్రల్ పార్కులో బోటింగ్కు అనువుగా 50 ఎకరాల్లో రిజర్వాయర్ను నిర్మించి పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. నీరుకొండలో 500 ఎకరాల్లో వాటర్ లేక్స్ ఏర్పాటుకు సన్నద్ధం చేస్తున్నాం. కొండవీటివాగు, పాలవాగు గ్రావిటీ కెనాల్ వంటి నీటి ప్రాజెక్టుల వెం బడి 20, 30 మీటర్ల వెడల్పుతో బఫర్ జోన్లను కూడా ఏర్పాటు చేస్తున్నాం. అనంతవరంలో 35 ఎకరాల్లో ఉద్యానవనం, రాష్ట్ర సచివాలయం ముందు 21 ఎకరాల్లో మల్కాపురం పార్కులను ఏర్పాటు చేసి వీటిలో విభిన్న రకాల మెడిసిన్ ప్లాంట్లను పెంచుతున్నాం’ అని వివరించారు. అమరావతిలో ఏడీసీ ఆ?ధ్వర్యంలో 360 కిలోమీటర్ల మేర సువిశాలమైన రవాణా వ్యవస్థలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. రూ.41 వేల కోట్ల వ్యయంతో ముఖ్యమైన మౌలిక వసతులైన వాటర్ లైన్లు, ఐసీటీ, విద్యుత్, గ్యాస్, వాటర్ డ్రెయిన్లు, నీటిపారుదల వ్యవస్థల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. టీడీపీ హయాంలో ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రూ. 5,100 కోట్లు ఖర్చుచేశామని.. వైసీపీ హయాంలో అమరావతి ముళ్లకంపతో నిండిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ముళ్ల కంపలను తొలగించడానికి రూ.36.50 కోట్ల వ్యయం తో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నిలిచిపోయిన రాజధాని ప్రాజెక్టుల స్థితిగతులపై మద్రాస్ ఐఐటీ, హైదరాబాద్ ఐఐటీ బృందాలు ఇప్పటికే క్షేత్ర స్థాయిలో పర్యటించాయని.. నిర్మాణాల నాణ్యతకు సంబంధించి సెప్టెంబరు మొదటి వారంలో నివేదిక ఇస్తాయని చెప్పారు.

## సచివాలయాల భవిష్యత్ ఏంటి

సేకరించి ప్రభుత్వానికి నివేదించేది. ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందుతున్న ప్రతీ ఇంటికి సంబంధించి ఇప్పటికే ఈ వ్యవస్థ వద్ద పూర్తి స్థాయి సమాచారం అందుబాటులో ఉంది. ఈ వ్యవస్థలోని సిబ్బంది ప్రభుత్వంలోని అన్ని శాఖలతో అనుసంధానం అయి ఉంటారు. గత ప్రభుత్వ హయాంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి పథకాల లబ్దిదారుల ఎంపిక నుంచి అమలు వరకు బాధ్యతలు కేటాయించింది. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాల బాధ్యతలను సచివాలయ వ్యవస్థ నుంచి తప్పించి ఆర్టీజీఎస్ కు అప్పగించేలా కసరత్తు చేస్తోంది. ఆర్టీజీఎస్ ను మరిత బలోపేతం చేయాలని నిర్ణయించింది. దీంతో, సచివాలయాల కొనసాగింపు వాటి బాధ్యతల పైన చర్చ మొదలైంది. సచివాలయ వ్యవస్థను పంచాయితీ రాజ్ శాఖలో విలీనం చేస్తారనే ప్రచారం ఉంది. ప్రభుత్వంలోని మంత్రులు మాత్రం సచివాలయ శాఖ కొనసాగుతుందని చెబుతున్నారు. దీంతో, ఇప్పుడు సంక్షేమ పథకాల అమలు పై ప్రభుత్వం తీసుకొనే నిర్ణయం పైన ఆసక్తి నెలకొంది.

## ఇసుక అక్రమాలపై కొరడా!

ఇసుక తవ్వకాలకు సంబంధించి జేపీ వెంచర్స్కు ఇచ్చిన అనుమతుల గురించి విచారించినట్లు తెలిసింది. కార్యాలయం గేట్లు మూసివేసి సిబ్బందిని మాత్రమే లోపలికి అనుమతించారు. రికార్డులను నిశితంగా పరిశీలించారు. ప్రకాశం జిల్లాలో ఇసుక తవ్వకాల లీజును వైసీపీ హయాంలో జేపీ వెంచర్స్కు ఇచ్చారు. అయితే, జేపీ వెంచర్స్ అప్పట్లో అడ్డగోలుగా తవ్వకాలు, అక్రమ రవాణా చేసినట్లు ఆరోపణలున్నాయి. వీటిపై ఏసీబీ అధికారులు సమగ్రంగా విచారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి ఎంత చెల్లించారు? అసలు బిల్లులు లేకుండా ఇసుక అక్రమ రవాణా ఎలా జరిగింది? అన్న విషయాలపై కూడా లోతుగా ఆరా తీసినట్లు సమాచారం. ఇసుక తవ్వకాలకు సంబంధించి జేపీ వెంచర్స్ ప్రభుత్వానికి రూ.13 కోట్లు చెల్లించాల్సి ఉందని గనుల శాఖ గతంలో నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. అయితే, ఆ మొత్తాన్ని ఇప్పటి వరకు చెల్లించలేదు. దీంతో బకాయిలకు సంబంధించిన సమాచారాన్ని కూడా ఏసీబీ అధికారులు సేకరించినట్లు తెలిసింది. కాగా, ఇసుక టెండర్లలో గనుల శాఖ మాజీ డైరెక్టర్ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఏసీబీ అధికారుల తనిఖీలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## అటకెక్కిన ‘ఫిష్ ఆంధ్ర’

దీనిపై దృష్టిపెడితే అవినీతి చేపలు దొరికే అవకాశం ఉంది. లబ్ధిదారులకు నగదు రాయితీ ఇచ్చి, నిర్దేశిత ప్రమాణాలతో రిటైల్ ఔట్లెట్లు ఏర్పాటు చేసుకోవాలని చెప్పాల్సిన మత్స్య శాఖ... ఫ్రాంచైజీ రుసు ము చెల్లించాలని, పరికరాలను తాము చెప్పిన సంస్థ నుంచే తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడే అవినీతి, అవకతవకలకు ఆస్కారం ఏర్పడింది. ‘ఫిష్ ఆర్ర?ధ’ కాస్తా... ‘స్కామ్ ఆర్ర?ధ’గా మారింది. వస్తుసామాగ్రిని తమకు అనుకూలమైన సంస్థల నుంచి కొనుగోలు చేయించి, నిధుల గోల్మాల్కు తెరదీశారు. బ్యాంకు రుణం, కేంద్రం, లబ్ధిదారుని వాటా నిధులతో వస్తు సామాగ్రి కొనుగోలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన తనవంతు వాటాను విడుదల చేయలేదు. లైవ్ ఫిష్ టబ్, బల్లలు, చేపలు శుద్ధి చేసే పనిముట్లు, శీతలీకరణకు రిఫ్రిజిరేటర్, ఐస్ తయారీ యంత్రం తదితర వస్తువులు... నాణ్యత ఏ మాత్రం లేనివాటిని ఎక్కువ ధరకు కొనుగోలు చేయించారు. లోగుట్టుగా అవినీతికి పాల్పడిన వైసీపీ నేతలు, అధికారులు... ప్రచారాన్ని మాత్రం ఊదరకొట్టారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 20,000 మందికి ఉపాధి లభించిందని వైసీపీ ప్రభుత్వం ఘనంగా ప్రకటించింది. ఫ్రాంచైజీ పేరుతో ఆరంభంలో రూ.80 వేలు వసూలు చేసిన మత్స్య శాఖ... ఫిష్ ఆంధ్ర బ్రాండింగ్ కోసం ప్రతి నెలా రూ.7,000 చెల్లించాలన్న నిబంధన పెట్టింది. ప్రారంభించిన కొద్ది నెలలకే కొనుగోలు చేసిన వస్తు సామాగ్రిలో చాలా వరకూ మూలకు చేరింది. నిర్వహణ భారమయింది. లైవ్ ఫిష్ వ్యాపారానికి ఆదరణ లభించలేదు. దీంతో ఫిష్ ఆంధ్ర అటకెక్కింది. మళ్లీ 20 వేల మంది రోడ్డుపైకి వచ్చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఈ పథకం తీరుతెన్నులపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తే అనేక అవకతవకలు బయటపడతాయి.

## ఏటీఎంలే టార్గెట్..

సీఐలు, సీసీఎస్, స్పెషల్ బ్రాంచ్, టెక్నికల్ స్టాఫ్, కర్ణాటక పోలీసులు శ్రమించారు. ఈ నెల 8న అనంతపురం నగరంలోని రామ్నగర్ ఎస్బీఐ ఏటీఎంలో దొంగలు రూ.29.80 లక్షలను ఎత్తుకెళ్లారు. ఈ నెల 2న కల్లూరు ఎస్బీఐ ఏటీఎంలో రూ.3,26,600, జూన్ 7న కూడేరు మండల కేంద్రంలోని ఏటీఎంలలో రూ.18,41,300 చోరీ చేశారు. కర్ణాటకలోని చిక్బళ్లాపూర్లో ఏటీఎం సెంటర్లో రూ.18,24,500 చోరీ చేశారు. చిత్తూరు జిల్లా గుడిపాల పోలీస్స్టేషన్ పరిధిలోని ఏటీఎం సెంటర్లో రూ.25,98,400 చోరీ చేశారు. నిందితుల నుంచి గ్యాస్ సిలిండర్, గ్యాస్ కట్టర్, 5 సెల్ఫోన్లు, 3 ఇనుప రాడ్లు, ఒక బాకు, కారం పొడి ప్యాకెట్, శానిటైజర్ స్ప్రే బాటిల్, పెయింట్ స్ప్రేలు, ఒక లారీని స్వాధీనం చేసుకున్నారు.

## మ్యానిఫెస్టో రిలీజ్

చేస్తే వారితో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధమన్నారు. శ్రీనగర్లో ఇవాళ పీడీపీ మేనిఫెస్టోను విడుదల చేసిన ముఫ్తీ.. నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు అజెండా ఆధారంగా పొత్తు పెట్టుకోవడం లేదని, సీట్ల పంపకాల ఆధారంగా పొత్తులు పెట్టుకుంటున్నాయని ఆరోపించారు. సీట్ల పంపకంపై మాత్రమే చర్చలు జరిగితే తమ పార్టీ ఏ కూటమిలోనూ చేరదని ముఫ్తీ తేల్చిచెప్పేశారు. పొత్తుకూ, సీట్ల పంపకాలకు ఏమాత్రం సంబంధం లేదన్నారు. తమ అజెండా ఫాలో అవుతామంటే మాత్రం ఆ రెండు పార్టీలతో కలిసేందుకు సిద్ధమన్నారు. జమ్మూ కాశ్మీర్ సమస్య పరిష్కారమే తమ పార్టీ అజెండా అని మెహబూబా ముఫ్తీ తేల్చిచెప్పారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పిఒకె)లోని హిందూ పుణ్యక్షేత్రమైన శారదా పీఠ్కు వెళ్లే మార్గాన్ని తెరవాలని పీడీపీ కోరుకుంటోందని ఆమె తెలిపారు. అలాగే 2019 నుంచి నిలిపేసిన వాణిజ్యాన్ని పునరుద్దరించేలా పాకిస్తాన్ తో చర్చలు జరపాలని ముఫ్తీ కోరారు. మరోవైపు పీడీపీ మ్యానిఫెస్టోలో ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ముఫ్తీ తెలిపారు. దేవాలయాలు, మసీదులు , గురుద్వారాలకు తమ పార్టీ ఉచిత విద్యుత్ ఇస్తుందని హామీ ఇచ్చారు. కాంట్రాక్టు ఉపాధ్యాయుల గౌరవ వేతనాన్ని పెంచుతామన్నారు. జైల్లో ఉన్న వారికి ఉచిత న్యాయం పొందే సదుపాయం కల్పిస్తామన్నారు.

## 17వ విడత సామాజిక తనిఖీలో 75,881రూ రికవరీ

**కరప, విశ్వంవాయిస్ న్యూస్ :**


స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన 17వ విడత సామాజిక తనిఖీ మండల పరిషత్ అధ్యక్షురాలు పెంకే శ్రీ లక్ష్మీ సత్తిబాబు అధ్యక్షత ఏర్పాటు చేయుట జరిగిందని ఎంపీడీవో కే అప్పారావు తెలిపారు. వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులు పాల్గొని సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీలో 75,881రూ లెక్కలలో చూపకపోవడంతో ఆయా సిబ్బంది వద్ద నుండి రికవరీ చేయడం జరుగుతుందని, ఏపీవో రమణ కుమార్ తెలిపారు. ఎంపీడీవో కే అప్పారావు డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి, ఏపీ డి పి. వసంత మాధవి, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి రవిశంకర్, హెచ్ ఆర్ మేనేజర్ రాజేష్, డిఆర్డిఏ డిపిఎం భరత్, ఏ ఈ జి శైలజ, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ వర్ధన్, ఏపీవో రమణ కుమార్ సామాజిక తనిఖీలోపాల్గొని, ఎన్ఆర్ఈజీఎస్, ఎన్టీఆర్ భరోసా, పంచాయతీరాజ్, వాటర్ ప్రాజెక్ట్, సర్వ శిక్ష అభియాన్ మొదలగు అభివృద్ధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందని రమణ కుమార్ పేర్కొన్నారు. ప్రజా వేదికలో గుర్తించిన అంశాలపై లెక్కలలో చూపని సొత్తు రికవరీ చేయుట జరుగుతుందన్నారు. సిబ్బంది నుండి 43,381రూ సిబ్బందికి విధించిన ఫైన్ 31,000, పంచాయతీరాజ్ పనులపై 1500 రూపాయలు రికవరీ చేయుట జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పార్టీ నాయకులు భోగి రెడ్డి కొండబాబు, బందారు మురళి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ ప్రైమరీ స్కూల్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** పట్టణం ముచ్చిమిల్లిలో ఉన్న మోడరన్ ఏబీసీ ప్రైమరీ స్కూల్ నందు ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. చిన్నారులు చిన్ని కృష్ణ,గోపికల వేషాధారణతో చూపరులను ఆకట్టుకున్నారు. స్కూల్ ప్రాంగణం అంతా బృందావనం తలపించినట్లు పండుగ శోభతో నిండి పోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన టీడీపీ సీనియర్ నేత, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రపంచానికి మహోన్నత భగవద్గీత అందించిన శ్రీకృష్ణ పరమాత్మ గురించి చిన్నారులకు బాల్యం నుండే తెలియజేసేలా ఇటువంటి కార్యక్రమం రూపొందించిన మోడరన్ అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి కృషి అభినందనీయం అన్నారు. మోడరన్ అధినేత లయిన్ జి.వి.రావు మాట్లాడుతూ శ్రీకృష్ణ తత్త్వం ప్రపంచానికి దిక్సూచి అని,భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని కొనియాడారు.అకడమిక్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ విద్యతో పాటు భారతదేశంలో ఉన్న గొప్ప ఆధ్యాత్మిక విలువలు కూడా చిన్నారులకు చేరేలా ఇటువంటి కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ యువనేత అక్కల రిశ్వంత్ రాయ్,మోడరన్ ప్రైమరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండో-బంగ్లా సరిహద్దుల్లో ఉద్రిక్తత




**న్యూఢిల్లీ/ఢాకా,** హసీనా రాజీనామా తర్వాత భారత్-బంగ్లాదేశ్ మధ్య సత్సంబంధాలు క్రమంగా బలహీనపడుతున్నాయి. తాజాగా.. భారత సరిహద్దు భద్రత దళం(బీఎసఎఫ్) చేపట్టిన పశువుల కంచెల నిర్మాణాన్ని బంగ్లాదేశ్ బోర్డర్ గార్డ్స(బీజీబీ) అడ్డుకుంది. ఈ ఘటన గురువారం సాయంత్రం ఉత్తర బెంగాల్లోని కుచ్బెహార్ సమీపంలో చోటుచేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి పశువుల కంచె నిర్మాణాన్ని నిలిపివేశామని.. అక్టోబరులో ఢిల్లీలో జరిగే ఉభయ దళాల డైరెక్టర్ జనరల్స్ సమావేశంలో ఈ అంశంపై చర్చిస్తామని పేర్కొన్నారు. సరిహద్దుల్లో పశువుల కంచె నిర్మాణానికి 2012లో ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరిందన్నారు. మరోవైపు శనివారం ఉదయం పొరపాటున బంగ్లాదేశ్ ప్రాదేశిక జలాల్లోకి ప్రవేశించిన ఐదుగురు పౌరులను తిరిగి అప్పగించడానికి బీజీబీ నిరాకరించింది. ఇదిలా ఉండగా, బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని సిల్హెట్ వద్ద భారత్లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి షంషుద్దీన్ చౌదురి మాణిక్ను బీజీబీ అరెస్టు చేసింది.

# ఎడిటర్ వాయిస్

## తెలుగు వికాసం !

'సంస్కృతంబులోని చక్కెర పాకంబు/ అరవ భాషలోని అమృతరాశి/ కన్నడంబులోని కస్తూరి వాసన/ కలిసిపోయె తేట తెలుగునందు' అంటారు మిరియాల రామకృష్ణ. భారతదేశంలోని అతి ప్రాచీన భాషల్లో తెలుగు ఒకటి. ప్రపంచవ్యాప్తంగా 18 కోట్ల మంది మాట్లాడే భాష తెలుగు. లిపి వున్న 6 వేలకు పైగా భాషల్లో..అందమైన లిపివున్న రెండో భాష తెలుగు. 15వ శతాబ్దిలో వినుకొండ వల్లభ రాయుడు-'జగతి దల్లికంటె సౌభాగ్య సంపద/ మెచ్చుటాడు బిడ్డ మేలుగాదె' అని తెలుగు ప్రాశస్త్యాన్ని కొనియాడినా..'తెలుగదేలయన్న దేశంబు తెలుగేను/ తెలుగు వల్లభుండ తెలుగొకండ/ ఎల్ల నృపులు గొల్వ ఎరుగవే బాసాడి/ దేశ భాషలందు తెలుగు లెస్స' అని కన్నడ ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాష కీర్తిని హిమాలయ శిఖరాగ్రాన నిలిపాడు. అయితే, గ్రాంథిక భాషలో వున్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకొచ్చి, వ్యవహారిక భాషలో వున్న సౌందర్యాన్ని, సౌలభ్యాన్ని తెలుగు భాష ఆవాహన చేసుకునేలా భాషోద్యమానికి శ్రీకారం చుట్టిన మూలపురుషుడు గిడుగు రామ్మూర్తి. అందుకే- 'గ్రాంథికమ్ము నెత్తిన పిడుగు గిడుగు/ వ్యవహార భాషోద్యమ స్థాపక ఘనుడు గిడుగు/ తేట తేనియల తెల్లని పాల మీగడ గిడుగు/ కూరి తెలుగు భాషకు గొడుగు గిడుగు' అన్నారు. పులిదిండి మహేశ్వర్. మనిషి నుంచి పుట్టిన భాష% కేవలం మాటల వారధి మాత్రమే కాదు, మన మూలాలను తెలియజెప్పి, ముందుకు నడిపే సారథి. ఆట, పాట, మాట, సంగీతం, కళలు, పండుగలు, సంస్కృతీ సంప్రదాయాలు ఏవైనా భాష లేకుండా పెంపొందలేవు. మాతృభాష ఏదైనా%అది తల్లితో సమానం. తల్లిపాలకు ప్రత్యామ్నాయం లేనట్లుగానే%అమ్మ భాషకూ ప్రత్యామ్నాయం లేదు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఉపాధి కోసం నేర్చుకోవాల్సి వచ్చిన ఆంగ్లభాష%స్థానికతను, ఉనికిని, మాతృభాషను మింగేసే స్థాయికి చేరింది. ఫ్రాన్స్, స్పెయిన్, చైనా, జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఇంజనీరింగ్, వైద్యశాస్త్రం వంటి కోర్సులన్నీ వారి స్థానిక భాషల్లోనే చెబుతున్నారు. విజ్ఞాన శాస్త్రాలను మాతృభాషలోనే చదువుకుంటున్నారు. ప్రపంచంలోని దాదాపు 110 దేశాల కంటే మన తెలుగునేల పెద్దది. చాలా యూరోపియన్ భాషలు కూడా తెలుగుకంటే చిన్నవే. కానీ, వాటికున్న గౌరవ మర్యాదలు తెలుగు భాషకు ఇవ్వడంలేదు. వేరే దేశాల్లో, ప్రాంతాల్లో%తెలుగు వచ్చిన వారితో తెలుగులో మాట్లాడాలన్నా కూడా ఆత్మన్యూనతా భావానికి గురయ్యే పరిస్థితి తెలుగోళ్లది. 'తెలుగువాడివై తెలుగు రాదనుచు/ సిగ్గులేక ఇంక చెప్పుటెందుకురా/ అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంచు/ సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా' అంటారు కాళోజీ. పరభాషా వ్యామోహంలో కొట్టుకుపోతూ%మాతృభాషను విస్మరించేవారికి ఇంతకంటే గొప్ప హెచ్చరిక ఏముంటుంది? తెలుగులో చదవడం, మాట్లాడటం ఓ అభిరుచి కావాలి. కొత్త పదాల సృష్టి జరగాలి. తెలుగు భాషలో సహజంగా ఇమిడిపోయే పదాలను ఆహ్వానించాలి. తెలుగు భాషను నేర్చుకోవడం, తెలుగు సంస్కృతిని పెంపొందించుకోవడం తద్వారా తెలుగు భాషను బతికించుకోవడం ప్రతి తెలుగువాడి బాధ్యత. 'పరభాషా జ్ఞానాన్ని సంపాదించు/ కాని నీ భాషలోనే నువ్వు సంభాషించు/ తల్లి తండ్రి నేర్పినట్టి మాతృభాషరా/ తెలుగు మాట్లాడి వాళ్ల ఋణం/ తీర్చరా%' అంటాడు సినీకవి చంద్రబోస్. ప్రజలు కార్పొరేట్ స్కూళ్ల మాయలో పడి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల ఆశల సౌధాల్లో చిక్కి%అటు మాతృభాష, ఇటు పరభాష-ఏదీ సరిగా నేర్చుకోలేని దుస్థితి నుంచి కాపాడాల్సిన బాధ్యత తెలుగు ప్రభుత్వాలదే. ప్రాథమిక స్థాయి నుంచే విద్యను మాతృభాషలో నేర్పించాలి. విజ్ఞాన శాస్త్రాలను తెలుగు భాషలోకి తర్జుమా చేయగలిగితే, తెలుగులోనే చదువుకునే అవకాశం లభిస్తుంది. పిల్లలకు మాతృభాషలో అందించే విజ్ఞానం తరతరాలకూ చేరుతుంది. గిడుగు వారి వారసత్వాన్ని భవిష్యత్తరాలకు అందించాల్సిన బాధ్యత మనది. ఆగస్టు 29 'తెలుగు భాషా దినోత్సవం' సందర్భంగా వివిధ సంస్థలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# జి.యం ఆవాలతో వంటనూనెల కొరత తీరుతుందా?

భారతదేశంలో కూడా 2000 సంవత్సరం నాటికి పార్లమెంట్‌లో చర్చ లేకుండా, రాష్ట్రాలతో సంప్రందింపులు జరపకుండా బి.టి పత్తి హైబ్రీడ్ విత్తనాల రూపంలో మొదటిగా ఇవి వ్యాపించాయి. గణాంకాల్ని తారుమారు చేసి పర్యవసానాన్ని గుర్తించకుండా చేసి, బి.టి హైబ్రీడ్‌లే అన్ని సమస్యల్ని పరిష్కరించ గలవని నమ్మించాయి కంపెనీలు. ఈ అనుభవాల్ని అప్పటి క్యాబినెట్ సెక్రెటరీ టి.ఆర్. సుబ్రమణ్యన్ ది హిందు పత్రిక (25.05.17)లో గుర్తు చేసుకొన్నారు. జరిగిన హ్రస్వదృష్టి సంస్కరణలు తెచ్చిన ప్రమాదాన్ని వివరించారు. అయితే బి.టి వంగ, బి.టి ఆవాలు వంటి పంటలకొచ్చేటప్పటికి విషయం కొంత అర్థమయ్యింది. అయినా నూతన సాంకేతికాలు లేక బయో టెక్నాలజీ అంటే జి.యం టెక్నాలజీ అని నమ్మిన దేశీయ శాస్త్రవేత్తలు, ఇంకా వాటిని (బి.టి విత్తనాలు) సమర్థిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు దేశం బి.టి ఆవాల రూపకల్పనలో పడింది. వాటికి దేశీయ తొడుగు ఏర్పడింది. గత 2-3 సంవత్సరాలుగా ప్రభుత్వ న్యాయవాదులు (సొలిసిటర్ జనరల్స్), జి.యం సాంకేతికాల విశేషణా వ్యవస్థ (జి.ఇ.ఎ.సి) సహకారంతో ఈ జి.యం ఆవాలు రూపొందించిన వారి తరఫున దేశ ఉన్నత న్యాయస్థానంలో పోరాడుతూనే ఉన్నారు. వారి ప్రతిపాదనలో ఉన్న లోపాన్ని అరుణ రూడ్రిగ్రస్ (జీన్ కాంపైన్), కవిత కురగంటి (జి.యం లేని భారత వ్యవసాయ సంఘం)లు కోర్టు ముందుంచారు. వీరి వాదనలకు స్పందించిన డాఁఁధీరజ్ సింగ్ (ఆవాల పరిశోధకుడు) న్యాయస్థానానికి అదనపు సమాచారాన్ని కూడా సమర్పించారు. ఐ.సి.ఎ.ఆర్ గత 10-12 సంవత్సరాల్లో అనేక ఆవాల హైబ్రీడ్లను రూపొందించి రైతులకిచ్చింది. అలానే ఆవాల పంటకు తగిన యాజమాన్య పద్ధతుల్ని విస్తరింపజేసింది. ఫలితంగా దేశంలో ఆవాల ఉత్పత్తులు 38 శాతం పెంచగలిగిన అంశాన్ని వివరించారు. డా. సింగ్ దేశంలో ఉన్న అతి విలువైన ఆవ మూల వంగడాల (జర్మ్‌పాజం) రక్షణ అవసరాన్ని గుర్తించి, ఈ జి.యం ఆవాల ప్రయత్నాన్ని తిరస్కరించాలని హెచ్చ రించారు. ప్రమాదకరమైన రసాయన కలుపు మందు వాడే పరిస్థితిని ఆవాల రైతులకు కల్పించవద్దని కోరారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్ని, ముఖ్యంగా రైతుల్ని వైరుధ్యాల వలయంలోకి నెడుతున్నాయి. ఒకవైపు ప్రకృతి (సహజ) వ్యవసాయమనే ప్రహసనానికి కేటా యింపులు, మరోవైపు జన్యు మార్పిడి సాంకేతికాలకు ప్రోత్సాహకాలు. తాజాగా దేశ ఉన్నత న్యాయస్థానం ముందుకి జన్యు మార్పిడి ఆవాల విషయం తీర్పుకు వచ్చింది.



కంపెనీల ఆర్థిక దన్నుతో, తస్కరించిన జన్యువుల నేపథ్యంలో అసంపూర్ణమైన, అసంబద్ధమైన క్షేత్ర స్థాయి అధ్యయనాలతో ఢిల్లీ యూనివర్సిటీ శాస్త్రవేత్త డాఁఁ దీపిక్ పెంతల్ ఎన్నో చట్టాల్ని, పర్యావరణ రక్షణ శాసనాల్ని, సాటి శాస్త్రవేత్తల విమర్శల్ని లెక్క చేయకుండా రూపొందించిందే ఈ "జి.యం ఆవాల" వంగడం. ఇది వాస్తవానికి బేయర్ కంపెనీ రూపొందించిన దానికి నకలు. దానికిప్పుడు "స్వదేశీ" అనే ముసుగు తొడిగారు. తక్కువ పురుగు మందులు, ఎక్కువ కలుపు మందులు వాడి సాగు ఖర్చును తగ్గించేందుకు(?) ఇది వేసులుబాటు కల్పిస్తుందన్నారు. పైగా దీని వల్ల వంటనూనెల కొరత తీరిపోతుందట! ఇదెంత అవాస్తవమో జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి శాస్త్రవేత్తలు బయటపెట్టారు. అలానే జి.యం హైబ్రిడ్లను నిషేధించి కేవలం సాధారణ కనోలా (ఆవాలు) రకాలను మాత్రమే పండించగలుగుతున్న బ్రిటన్, ఫ్రాన్స్, చెకోస్లేవేకియా, నెదర్లాండ్స్, స్పెయిన్, జర్మనీ వంటి దేశాల ఆవపంట ఉత్పాదత భారతదేశం కంటే ఎందుకు ఎక్కువో వీళ్ళు చెప్పరు. బీహార్‌లో గత 8-10 ఏళ్లల్లో "సిస్టమ్ ఆఫ్ మస్టర్డ్ ఇంటెన్సిఫికేషన్" అనే పథకం ద్వారా దేశీయ వంగడాలు మాత్రమే వాడి ఏ విధంగా అధిక దిగుబడులు తీశారో వీళ్ళు గుర్తించరు. అయినా డాఁఁదీపక్ రూపొందించిన "ధారా మస్టర్డ్ హైబ్రిడ్-2" విడుదలకు రంగాన్ని సిద్ధం చేశారు. ఈ దశలో పర్యావరణ, ప్రజారోగ్య ఉద్యమకారులు కొందరు న్యాయస్థానం ద్వారా ఈ వరవడికి అభ్యంతరం తెలియజేశారు. జి.యం ఆవాల పరిశోధనలో ఉన్న లోపాల్ని, వాటి ద్వారా సమర్పించిబడ్డ గణాంకాల డొల్లతనాన్ని, జి.ఇ.ఎ.సి వారి అసంపూర్ణ వివరణని బహిర్గత పరిచారు. ఫలితంగా గత సంవత్సరం కోర్టు వారి ఆదేశం ప్రకారం, జి.యం. ఆవాలపై మళ్లీ క్షేత్ర పరిశోధనలు జరపాల్సి వచ్చింది. జి.ఇ.ఎ.సి వారు వాటిని విశ్లేషించాల్సి వచ్చింది. 2020-21లో దేశానికి 24.6 మిలియన్ టన్నుల వంటనూనెలు అవసరమైతే, కేవలం 11.1 మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి చేశామట. పర్యవసానం రూ. 1,50,000 కోట్లు ఖర్చు చేసి 13.45 మి.ట వంట నూనెల్ని దిగుమతి చేసుకొన్నామట. 2022-23లో ఇది 15.5 మి.ట చేరిందట. మనం పర్యావరణ, ప్రజారోగ్య రక్షణ అని సమర్థించుకొంటే ప్రజల ఆహార హక్కు చట్టాన్ని అటకెక్కించవలసి వస్తుందట. పైగా మనకు వంటనూనెల్ని అమ్మే అమెరికా, మెక్సికో, కెనడా, బ్రెజిల్ వంటి దేశాల్లో జి.యం పంట విత్తనాలు వాడబడుతున్నాయట. ఈ సమస్యల పరిష్కారానికి ఈ జి.యం ఆవాలు (డి.యం.హెచ్11) దారి చూపబోతున్నదట. వారి వాదనలకు ప్రతిగా, న్యాయవాది ప్రశాంత భూషణ్‌కోర్టు వారికి మరో కోణంలో వివరించారు. ఈ సాంకేతికాల్ని రూపొందించిన వారు, పరీక్షించిన వారు కోర్టు వారు కోరినట్లు పరిపూర్ణ ఫలితాలతో రాలేదు. అసంపూర్ణ క్షేత్ర పరిశీలనలు, అసంబద్ధ విశ్లేషణతో తమ నివేదికల్ని కోర్టు ముందుంచారు. జి.యం ఆవాలులో చొప్పించిన కలుపు మందు తట్టుకొనే జన్యువు నిష్ప్రయోజనమైనది. వాస్తవానికి ఆ కలుపు మందు (గ్లైఫొసేట్) అమెరికాలో మాదిరి భారతదేశంలో వాడడం లేదు. నిజానికి దాన్ని భారతదేశంలో నిషేధించారు. దాని ద్వారా వచ్చే అనేక అనర్థాలు ప్రపంచ వ్యాపితంగా గుర్తించారు. పైగా అంతర్జాతీయ ఒప్పందాల ప్రకారం (కార్టాజినా అగ్రిమెంట్) ఒక పంట మూలాలు ఉన్న ప్రాంతాల్లో ఆ పంట రకాల్లోకి ఈ జి.యం సాంకేతికాల్ని ప్రవేశ పెట్టకూడదు. అంటే వంగ, ఆవాలు వంటి పంటలు ముఖ్య మూలాలున్న చోట పనికి రాని ఇటువంటి పరిశోధనలు చేయకూడదు. భారతదేశంలో 5,500 పైగా మూల రకాలు ఆవ పంటల్లో ఉన్నాయని గుర్తించాలి. అంతేగాక భారతదేశం దిగుమతి చేసుకొనే వంటనూనెల్లో ఆవాల నూనె (కనోలా) శాతం చాలా తక్కువ. గణాంకాల ప్రకారం మన వంట నూనెల ఖర్చు పామ్ ఆయిల్, సోయాబీన్, పొద్దుతిరుగుడు వంటి వాటి వల్ల ఎక్కువ. అలానే ఆవాలు సాగు చేసే ప్రాంతాల్లో స్థానిక సంస్థల దన్నుతో జరిగే పరిశోధనా ఫలితాల్ని విస్తరింపజేసి, రైతులను (ఉత్పత్తిదారులను) రక్షింపజేస్తే ఫలితం ఎక్కువని 1985-90లో నడిచిన "ఆయిల్ సీడ్ స్పెషల్ మిషన్ (రాజీవ్ గాంధీ-యం.వి.రావు)" గుర్తించింది. ఆ తరహా వరవడి దేశంలో కొరవడడం వల్ల వంట నూనెల కొరత ఉన్నదని తేలింది. ఈ అంశంపై తీర్పు ఇవ్వాల్సిన జస్టిస్ నాగరత్న, సంజరు కరోల్‌లు, మరో ముఖ్యమైన విషయాన్ని గుర్తించారు.

## కెరీర్ వాయిస్

### మైక్రోసాఫ్ట్ కోతలు మొదలు





మంచి కానీ చెడు కానీ దిగ్గజ తీసుకునే నిర్ణయాలు సంబంధిత రంగాలకు చెందిన మిగిలిన కంపెనీలకు ఒక దిశానిర్దేశంగా మారుతుంటాయి. ఒక వ్యూహంలో భాగంగా పెద్ద కంపెనీలు నిర్ణయం తీసుకుం టాయి కాబట్టి.. మనం ఆ బాట లోనే నడుద్దామన్నట్లుగా వాతావర ణం మారుతుంది. ఏతావాతా సదరు రంగం మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. పాజిటివ్ అంశాల మీద ఇలాంటి రియాక్షన్లు తక్కువగా ఉంటాయి కానీ.. నెగిటివ్ అంశాల మీద మాత్రం సత్వరమే స్పందించే తీరు ఉంటుంది. ఓవైపు మాంద్యం.. మరోవైపు యుద్ధాలు.. ఇంకోవైపు ఏఐ.. వెరసి ఐటీ రంగం తీవ్రమైన ఆటుపోట్లకు గురవుతోంది. పెరిగిన వ్యయాల్ని సర్దుబాటు చేసుకోవటం కోసం ఉద్యోగుల్ని ఇళ్లకు పంపేలా పలు కంపెనీలు నిర్ణయాలు తీసుకోవటం తెలిసిందే. గడిచిన రెండేళ్లుగా ఐటీ రంగంలో లేఆఫ్ లు ఎక్కువై పోయాయి. దీంతో.. ఈ పరిస్థితిలో మార్పు ఎప్పటికి వస్తుందన్నది పెద్ద ఆందోళనగా మారింది. ఇదిలా ఉంటే తాజాగా ఐటీ రంగంలో దిగ్గజ సంస్థల్లో ఒకటైన మైక్రోసాఫ్ట్ తాజాగా తన ఉద్యోగుల్లో కొందరిని ఇంటికి పంపుతూ నిర్ణయం తీసుకుంది. వేర్వేరు ప్రాంతాల్లో పని చేస్తున్న వివిధ టీంలకు చెందిన వారిని తాజా రౌండ్ లో తొలగించినట్లుగా గ్రీక్ వైర్ మీడియా సంస్థ వెల్లడించింది. ఇదిప్పుడు టెక్ ప్రపంచంలోనూ.. ఐటీ రంగంలోనూ పెను సంచలనంగా మారింది.

ఇదిలా ఉంటే.. లేఆఫ్ లకు గురైన ఉద్యోగులు లింక్డిన్ వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఏయే రంగాల్లో లేఆఫ్ లు ప్రకటించారన్న దానిపై కొంత సమాచారం బయటకు వస్తోంది. ఇదిలా ఉంటే.. తాజా తొలగింపులపై మైక్రోసాఫ్ట్ అధికార ప్రతినిది స్పందించినట్లుగా వార్తలు వస్తున్నాయి. వ్యాపారం అన్న తర్వాత ఎప్పటికప్పుడు మార్పులు సర్వసాధారణమని.. కొత్త ఆర్థిక సంవత్సరంలో అడుగు పెడుతున్న వేళలో.. పునర్నిర్మాణ ప్రక్రియను చేపట్టినట్లుగా పేర్కొన్నారు. లేఆఫ్ లను ప్రకటించటం సంస్థలో ఇదే తొలిసారి కాదన్న కంపెనీ.. ఎంతమందిని తాజాగా ఇంటికి పంపిన వైనంపై మాత్రం ఎలాంటి సమాచారాన్ని వెల్లడించలేదు. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల్ని చూస్తే.. ఈ ఏడాది జనవరిలో గేమింగ్ డివిజన్ లో 2 వేల మందిని తొలగించినట్లుగా సమాచారం బయటకు వచ్చింది. ఈ మధ్యన సంస్థకు చెందిన అజ్యూర్.. మిక్సెడ్ రియాలిటీ విభాగానికి చెందిన వెయ్యి మందిని జూన్ లో తొలగించారు. తాజా లేఆఫ్ లు గత నెలకు అదనమన్న విషయాన్ని మర్చిపోకూడదు. ఇదిలా ఉంటే.. గత ఏడాదిలో దాదాపు 5 వేల మంది వరకు ఉద్యోగుల్ని మైక్రోసాఫ్ట్ ఇంటికి పంపినట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాదిలో సంస్థలోని 2.32 లక్షల మందికి గాను.. ఏడాది చివరకు 2.27లక్షల మంది మాత్రమే ఉన్నారు. మరోవైపు ఈ ఏడాది గడిచిన ఆర్నెల్ల వ్యవధిలో దాదాపు లక్ష మంది వరకు ఐటీ ఉద్యోగులకు కంపెనీలు లేఆఫ్ లు ప్రకటించినట్లుగా చెబుతున్నారు. ఇలాంటి వేళలో.. దిగ్గజ సంస్థల్లో ఒకటైన మైక్రోసాఫ్ట్ ప్రకటించిన తాజా లేఆఫ్ ఐటీ రంగ కంపెనీలపై మరింత ప్రభావం చూపుతుందన్న అంచనా వ్యక్తమవుతోంది. చూస్తుంటే.. ఐటీ ఉద్యోగుల కష్టాలు ఇప్పట్లో తీరేలా కనిపించట్లేదని చెప్పాలి.

## క్రైం వాయిస్

### వెంచర్ చూపిస్తామని చెప్పి తీసుకెళ్లి రేప్



హైదరాబాద్ మహానగరంలో దారుణం చోటు చేసుకుంది. ఉద్యోగ విధుల్లో భాగంగా సైట్ విజిట్ మీటింగ్ పేరుతో ఒక యువతిని సంస్థకు చెందిన ఇద్దరు సహోద్యోగులు తమతో తీసుకెళ్లి రేప్ చేసిన వైనం వెలుగు చూసింది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో ఈ ఆరాచకం బయటకు వచ్చింది. తొలుత అత్యాచారయత్నం అన్న మాట వినిపించినప్పటికీ.. పోలీసుల విచారణ.. వైద్య పరీక్షల్లో అత్యాచారం జరిగిందన్న విషయం వెల్లడైంది. తమతో కారులో తీసుకెళ్లిన సదరు సహోద్యోగులు ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం.. మత్తు మందు కలిపిన స్వీట్లను ఆమె చేత తినిపించి.. కూల్ డ్రింక్ తాగించారు. మత్తులో స్పృహ కోల్పోయిన ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. సంచలనంగా మారిన ఈ దారుణ ఉదంతంలోకి వెళితే.. కడప జిల్లాకు చెందిన పాతికేళ్ల యువతి డిగ్రీ వరకు చదువుకొని జాబ్ కోసం హైదరాబాద్ కు వచ్చింది. మియాపూర్ లోని ఒక రియల్ ఎస్టేట్ సంస్థలో ట్రైనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ గా చేరింది. అక్కడే హాస్టల్ లో ఉంటోంది. అదే సంస్థలో కర్నూలు జిల్లాకు చెందిన జనార్ధన్ (26), కడప జిల్లాకు చెందిన సంగారెడ్డి (27)లు కూడా పని చేస్తున్నారు. సంగారెడ్డికి సొంతంగా కారు ఉంది. గత నెల 30న యాదగిరిగుట్ట సమీపంలో సంస్థకు చెందిన వెంచర్ ఉందని.. దాన్ని చూపించేందుకు తాము వెళుతున్నట్లుగా చెప్పారు. సైట్ విజిట్ తో పాటు.. మీటింగ్ కూడా ఉందని చెప్పటంతో ఆమె వారి మాటల్ని నమ్మింది. వారితో సమావేశానికి వెళ్లిన ఆమె.. తిరుగు ప్రయాణం అయ్యేసరికి రాత్రి అయ్యింది. రాత్రి పదిన్నర గంటల వేళలో కారు ఆపారు. ఎందుకు ఆపారంటే.. కారు చెడిపోయిందని అబద్ధం చెప్పారు. ఆమె తినేందుకు మత్తుమందు కలిపిన స్వీట్లు, కూల్ డ్రింక్ ఇచ్చారు. ఆకలిగా ఉండటంతో వాటిని తిన్న ఆమె కాసేపటికే మత్తులోకి జారిపోయింది. దీంతో ఒకరి తర్వాత ఒకరు ఆమెను అత్యాచారం చేశారు. తర్వాత అదే వాహనంలో తెల్లవారుజామున మూడు గంటల వేళలో ఆమెను హాస్టల్ వద్ద వదిలేసి వెళ్లిపోయారు. తనకు జరిగిన ఘటనపై బాధితురాలు స్నేహితురాలి సాయంతో పోలీసులకు సమాచారం అందించి.. ఫిర్యాదు చేసింది. తొలుత ఈ కేసును ఉప్పల్ లో నమోదు చేయగా.. తర్వాత మియాపూర్ కు బదిలీ చేశారు. నిందితులు ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. ఇదిలా ఉంటే.. సదరు రియల్ ఎస్టేట్ సంస్థ మాత్రం.. బాధితురాలు తమ ఉద్యోగిని కాదని.. తాము ట్రైనీలను అపాయింట్ చేసుకోమంటూ ప్రకటన జారీ చేయటం గమనార్హం. అయితే.. ఈ వివాదంలో తమకు నష్టం జరుగుతుందన్న ఉద్దేశంతోనే ఇలాంటి ప్రకటన ఇచ్చి ఉంటారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సాంకేతిక కారణాలు చూపించి.. తమ బాధ్యత నుంచి తప్పించుకోవటానికి సదరు రియల్ ఎస్టేట్ సంస్థ ప్రయత్నిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. అయితే.. పోలీసులు ఈ అంశం మీదా విచారణ జరుపుతున్నారని.. త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తారని చెబుతున్నారు.

# చాణూర ముష్టికులు ఎవరు?? వారి వృత్తాంతం ఏంటి!

చాణూర ముష్టికులు కంసరాజుకు నమ్మిన బంటులు. వారు సంసుడి సమావేశంలో కంసుడి వెనుక నిలబడుకుని ఉండగా అక్కడికి బలరామకృష్ణులు వెళ్లారు. చాణూరుడు కృష్ణుడి దగ్గరకు వెళ్ళి 'కృష్ణా! నువ్వు చిన్నవాడివని మేమనుకోవడం లేదు. వేయి ఏనుగుల బలంగల కువలయాపీడాన్ని అనాయాసంగా కూల్చివేశావు. నీ శక్తిసామర్థ్యాలను మల్లయుద్ధంలో చూపి మా చక్రవర్తికి ఆనందం కలుగజేయి. 'మా మల్లయుద్ధ విశారదులు నీతో తలపడతారు. బరిలో వారితో పోరాడి మాకు వినోదం కలిగించు' అన్నాడు. కృష్ణుడు సమ్మోహకరంగా నవ్వి 'యోధులూ, యుద్ధ విశారదులూ అక్కర్లేదు. నేను నీతో తలపడతాను. మా అన్న బలరాముడు ముష్టికుడితో తలపడతాడు. ఇష్టమయితే ముందుకు రండి' అన్నాడు. ఆ మాటలకు చాణూరుడికి రోషం వచ్చింది. మహారాజు సైగతో చాణూర ముష్టికులు రామకృష్ణుల మీదకు దూకారు. ముష్టికుడు అతి భీకరంగా గర్జించాడు. జబ్బలు చరిచాడు. ఆ ధ్వనికి బెదిరిపోయినట్టు కృష్ణుడు గబగబా బలరాముడి వెనక్కి వెళ్ళి దాక్కున్నాడు. అది చూసి చాణూరుడు పగలబడి నవ్వాడు. 'నవమన్మథమొలకా! యుద్ధమంటే ఆడపిల్లల్నీ, గొల్ల పిల్లల్నీ వెంటేసుకుని బృందావనంలో తిరగడంకాదు. మా జబ్బల చరుపు మీ నారదుడి వీణానాదంలా వుండదు. మా బాహునాదం విని తట్టుకోవడానికి గుండెధైర్యం కావాలి. రా! గొల్లపిల్లడా! ధైర్యముంటే ముందుకు రా' అని హేళన చేశాడు. మాధవుడు మందగమనంతో ముందుకు వచ్చి నిలిచాడు. తన లీలామానుష స్వరూపాన్ని ప్రదర్శించాడు. శక్తికి ప్రతిరూపంలా చెలరేగాడు.



హెూరాహెూరీగా పోరు సాగింది. మల్లులకు పిడుగు మాదిరిగా, చాణూర ముష్టికులకు అంకుశంలా, కంసరాజుకు మృత్యుదేవతగా, అజ్ఞానులకు అల్పుడుగా, పెద్దలకు తత్త్వస్వరూపుడిగా, కన్నెలకు నవమన్మథుడుగా, యాదవులకు సాక్షాత్తూ శ్రీమన్నారాయణుడిగా నల్లనయ్య గోచరించాడు. చాణూర ముష్టికులు బలరామకృష్ణుల ధాటికి తట్టుకోలేకపోయారు. శ్రీకృష్ణుడు చాణూరుడ్ని పట్టుకొని గిరగిర తిప్పి నేలకేసి కొట్టాడు. అతను నెత్తురు కక్కుకుని ప్రాణం వదిలాడు. బలరాముడు ముష్టికుడ్ని పడద్రోసి పాదాలతో తొక్కి చంపాడు. సభలో హాహాకారాలు, హర్షధ్వానాలు, జయజయ నాదాలు చెలరేగాయి. సభలోని మల్లులందరూ బెదిరి తలో దిక్కుకూ చెదిరిపోయారు. పూర్వం అమరావతీపురంలో ఉతథ్యుడనే ఒక మహర్షి ఉండేవాడు. ఆయనకు అయిదుగురు కుమారులు. అమిత సౌందర్యమూర్తులు. వారు పెరిగి పెద్దవారయ్యారు కానీ, విద్యాబుద్ధులు మాత్రం అబ్బలేదు. అయినదానికీ, కానిదానికీ అందరితో కయ్యానికి కాలు దువ్వేవారు. బలాధిక్యత మాత్రమే కలిగింది వాళ్ళకు. అది చూసి ఉతథ్యుడు బాధపడి, కొడుకులు భ్రష్టులైనారని భావించి వారికి ధర్మమార్గాన్ని బోధించాలని ఎంతగానో ప్రయత్నించాడు. కాని ఆయన ప్రయత్నాలు ఫలించలేదు. తండ్రి మాట కొడుకులు ఇసుమంతైనా వినేవారు కాదు. రాక్షసంగా ప్రవర్తించేవారు. ఉతథ్యుడు ఒకసారి కోపం పట్టలేక 'మీరు రాక్షసులై పుట్టి, రాక్షససంపర్కం పొంది మల్లవిద్యాప్రదర్శకులుగా చరిస్తారు' అని ఐదుగురు కొడుకుల్నీ తీవ్రంగా శపించాడు. తండ్రివల్ల ఆ విధంగా శపింపబడ్డ సోదరులే ఆ తరువాత చాణూరుడు, ముష్టికుడు, కళలుడు, తోశాలకుడు, కూటుడు అనే అసురులుగా పుట్టి, కంసుని కొలువులో చేరి, చివరికి నల్లనయ్య చేతిలో శాప విముక్తి పొందారు.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ ఆగస్టు/25/2024

04

www.viswamvoice.com


# కత్తిపూడిలో డియోనిన్ క్లోరైడ్ దగ్ధం కలకలం



గ్రామాన్ని కప్పేసిన నల్లని దట్టమైన పొగ

కళ్ళు, ముక్కు, గొంతుల్లో మంట

భయభ్రాంతులకు గురైన ప్రజలు

అగ్ని, పోలీసు శాఖల సహాయక చర్యలు

నెమ్మదించిన విషమ పరిస్థితి



శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ : ఊరి చివర పాడుబడిన భవపు ఓ హిందూ ఆధ్యాత్మిక ఆశ్రమ సముదాయపు ఆరుబయలు నిర్జన ప్రదేశం. అక్కడే ఉపయోగంలో లేని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం. అక్కడే డైక్వలినియం క్లోరైడ్ గా చెపుతోన్న 10 డబ్బాల్లో నిక్షిప్తం చేసిన ఓ రకమైన ఇంధనం. ఆ డబ్బాల్లోంచి ఇంధనం బయటకు చిమ్ముకు వస్తున్నప్పుడు దానిపై నీరు పడితే భస్మమై దట్టమైన కారు పొగ క్షణాల్లో ఊరంతా కమ్మేసి, ప్రజల కళ్ళు, ముక్కు, గొంతు, ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించి మంట కలిగించడం, దుర్వాసన రావడం ఈ ఇంధన స్వభావం. అయితే ఇటీవల అడపా దడాపా కురుస్తున్న వాన చినుకులకు ఇదంతా జరిగింది. ఊర్లో కలకలం, భయానక వాతావరణం సృష్టించింది. ఏం జరుగుతుందో తెలియని గందరగోళానికి దారితీసింది. ఈ ఘటన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలో సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల మధ్య జరిగింది. ప్రత్తిపాడు నుంచి అగ్నిమాపక శకటం, అన్నవరం నుంచి రక్షకభటులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. స్థానికంగా ఓ ముద్రణా వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారి చక్రి పది రోజుల క్రితం ఈ ఇంధన డబ్బాలను తెచ్చి రాజమహేంద్రవరం జాతీయ రహదారి పక్కన వడ్డి చెరువు సమీపంలోని ఆశ్రమం బయట నిర్జన ప్రదేశంలో దాచి పెట్టాడు. పొలంలోకి వెళ్ళే రైతులు, పశువుల కాపరులు, రజకుల కంటపడి విషయం గ్రామ పార్టీ పెద్దలు వరకూ వెళ్ళింది. ఇటువంటి ప్రమాద కారక ద్రావణాలను గ్రామం మధ్యలో ఉంచడం ప్రమాదం కాబట్టి తీసెయ్యమని ఆదేశించారు. ఇంకా తియ్యలేదు. వర్షాలకు ప్రమాదానికి కారణం అయ్యింది. ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ప్రత్తిపాడు అగ్నిమాపక శకటం, అన్నవరం నుంచి రక్షకభట సిబ్బంది సకాలంలో సహాయక చర్యలు చేపట్టారు. వాయువు, మంటలను అదుపు చేసేందుకు నీళ్ళను పోస్తే మరింత మంటలు చెలరేగుతాయనే విషయాన్ని తెలుసుకుని ఆ డబ్బాలపై ఇసుకను పోసి వాటిని కప్పి ఉంచి ప్రస్తుత ప్రమాదానికి అడ్డుకట్ట వేసారు. శాశ్వత పరిష్కారం చేయాల్సి ఉంది. పోలీసులు ఏ విషయమూ నిర్ధారణగా స్థానిక ప్రజలకు చెప్పలేక పోతున్నారు. పోలీసులు నిర్ధారణగా చెబుతోంది ఒకే ఒకటి. ఇది గుర్తు తెలియని వ్యక్తుల పని అని. ఇంకా చూడాలి ఇంకేం జరుగుతుందో... !? పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# ఉన్నత పదవులు చేపట్టాలి

## ప్రభుత్వ ఆసుపత్రిలో





**మండపేట టౌన్, శ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని. దళిత నాయకులు లంక జాన్, పెనుముచ్చి బాబు సుకుమార్ లు పేర్కొన్నారు. ఆమె పుట్టిన రోజు సందర్భంగా శనివారం మండపేట ప్రభుత్వ ఆసుపత్రి లో గర్భిణీ లు రోగులకు బ్రెడ్ లు ఆపిల్ పండ్లు పంపిణీ చేశారు . ఓం జ్యులరీస్ ఓం సిటీ అధినేతలు పతి వాడ రమణ, కొమ్ము రాంబాబు లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో లంక జాన్, పెనుముచ్చి బాబు సుకుమార్, తాడల వర ప్రసాద్ ,సనాల ధనరాజు, మోరంపూడి విజయ్,సవరపు చందరం,ఆంధ్ర ఆటో వర్క్స్ రామచంద్రపురం డివిజన్ ఆటో నాయకులు బాబు సుకుమార్ మాట్లాడుతూ మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి పుట్టిన రోజు సందర్భంగా ఆమె ఆరోగ్యంగా ఉండాలనీ పేర్కొన్నారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్ని జరుపుకోవాలని ఆకాక్షించారు. రాజకీయంగా ఉన్నత శిఖరాలు అందుకొలవాని కోరారు.

# సమాజ సేవ

# శ్రీవిధా సేవా సంస్థ లక్ష్యం

## చైర్మన్ పొలమూరి ప్రసాదరావు




**అమలాపురం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రముఖ సీనియర్ ఇంజనీరు, సామాజిక వేత్త, స్నేహ సంస్థల ఎక్జిక్యూటివ్ డైరెక్టరు, విసిపిఎల్ సంస్థ, సిఎండి, రచయిత, శ్రీవిధా సేవాసంస్థ చైర్మన్ పొలమూరి ప్రసాదరావు, ధరణిల మనవరాలు త్రివిధ పుట్టిన రోజు సందర్భంగా, సంస్థ సభ్యులు శ్రీమౌన, సంస్థ ఆశయాలు, చేపట్టే కార్యక్రమాలు వివరించారు. శ్రీవిధా సేవా సంస్థ ముఖ్యముగా పాఠశాల బాల బాలికలకు విద్యా, ఆరోగ్యపరమైన సామాజిక పరమైన చైతన్యం కల్పించే దిశగా పలు రకాల కార్యక్రమాలు, సమాజంలో వృద్ధ పేద గృహిణులకు ఆరోగ్య చైతన్యం మరియు సమిష్టి ఆదాయ వనరుల కల్పనకు మార్గాన్వేషణ మొదలగు కార్యక్రమాల రూపకల్పన చేసి, ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకొని ముందుకు సాగుతుందని వ్యవస్థాపక అద్యక్షులు పొలమూరి ప్రసాదరావు తెలియజేసారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, అమలాపురం పట్టణంలో ఎబిసిడి యెందూరి కన్వెన్షన్ హాలునందు కన్నుల పండుగగా జరిగిన కార్యక్రమానికి, పలువురు పురప్రముఖులు, కుటుంబసభ్యులు హాజరై చిన్నారిని దీవించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర నాయకులు మెట్ల రమణబాబు, అల్లాడ సోంబాబు, స్థానిక శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావుతనయుడు కిరణ్, మండల టిజిపి అధ్యక్షులు మల్లుల పోలయ్య, వైసిపి నాయకులు వంటెద్దు స్వామినాయుడు, మాజీ ఎంపీపీ బొర్రాఈశ్వరరావు,అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ, ఏరియా హాస్పటల్ సూపరిండెంట్ డా. శంకరరావు, ప.రాజ్ డిఇఇ అన్యం రాంబాబు, జెయిలు రాధాకృష్ణ, ఆర్ డి వో ఆఫీసు డిప్యూటీ తాసిల్దారులు బాల, భాస్కర్, విజయకుమారి, శిరీష, అయినవిల్లి టిడిపి నాయకులు గుమ్మడి వెంకటేశ్వరరావు, గన్నవరం నియోజక వర్గ జనసేన నాయకులు, ఊడుమూడి జనసేన ఎమ్ పిటిసి సూరయ్యకాపు, విష్ణుశ్రీ హొటల్స్అధినేత నల్లా విష్ణుమూర్తి, ప్రముఖ వ్యాపార వేత్త చింతా అత్తిలింగం, ప్రముఖ రియల్టర్ జివి మాల్ అధినేత మండేల బాబి , నేదునూరు సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, ఇందుల్లి హైస్కూల్ హెచ్ ఎమ్ శ్రీనివాస్, రామారావు, పిఇటి బుజ్జి, ఎస్టిహెచ్ అధినేత రాకుర్తి ప్రసాద్, మరొక హెచ్ ఎమ్ మావూరి వెంకట రత్నం, శాంతి వొకేషనల్ కాలేజీ అధినేత శాంతికుమార్, బొంతు బాలరాజు, స్నేహిత సేవా సంస్థ స్వర్ణలత, శ్రీనివాస్, దేవరపల్లి గీత, బేబీ సరోజిని, మాణిక్యాలరావు అలాగే త్రివిధ ఇరు కుటుంబాల సభ్యులు కళ్యాణ్, రమేష్ బాబు, రాజు, అశోక్, కుశలన్న, నాగమణి, వినయ్, లవరాజు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

### వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన

# ఎమ్మెల్యే వేగుళ్ళ



**కపిలేశ్వరపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** కపిలేశ్వరపురం మండలం కాలేరు లో చుంద్రు అమ్మన్న, సావిత్రి దంపతుల జ్ఞాపకార్ధం వారి కుమారులు వీర ప్రతాప్, శ్రీనివాసరావు చే ఏర్పాటుచేసిన సురక్షిత మంచినీటి ప్లాంటు ను శనివారం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ సర్పంచ్ దాయం కావేరి శేఖర్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వల్లూరి కాశీ విశ్వనాథం, చుంద్రు రామకృష్ణ చౌదరి, ముత్యాల సత్యనారాయణ, మత్తాల మధుసూధనరావు, పెయ్యల యాకోబు, తదితర్లు పాల్గొన్నారు.

### ఘనంగా చైర్‌పర్సన్ రాణి

# పుట్టిన రోజు వేడుకలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**

మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.రథం సెంటర్ లోని ఆమె కార్యలయం లో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్య లో చేరుకొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.తొలుత తర్వనిపేట లోని శ్రీ సాయి బాబా ఆలయం లో విశేష పూజలు నిర్వహించారు.అనంతరం ఓం జ్యులరిస్ అధినేతలు పతి వాడ రమణ, కొమ్ము రాంబాబు ల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి కట్ చేశారు. కౌన్సిలర్ లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, కౌన్సిలర్ లు భవాని, జోన్నపల్లి విజయలక్ష్మి,శెట్టి కళ్యాణి, సరస్వతి,నిలం దుర్గా, ఎన్నాన ప్రభావతి, కొప్పిరెడ్డీ పద్మావతి, వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### ఘనంగా ఆయిల్ ఫామ్ సాగు

# విస్తరణ మహోత్సవాలు

## ప్రభుత్వ రాయితీలతో లాభసాటిగా ఆయిల్ ఫామ్






**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో గత మాసం జూలై 15 నుండి సెప్టెంబర్ 15 వరకు ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ దుర్గేష్ అన్నారు. శనివారం గాదరాడ ఓం శివశక్తి పీఠం ఆవరణలో పతాంజలి ఫుడ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవంలో భాగంగా ఆయిల్ ఫామ్ తోటల పెంపకం, సాగు మెలకువలు, చీడపీడలపై అవగాహన కల్పించి ప్రభుత్వ రాయితీలు,తోటలో అంతర్ పంటల వల్ల లాభాలు రైతులకు తెలియజేశారు. సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ గతంలో మన భారత్ ఇతర దేశాల నుండి పామాయిల్ దిగుమతి చేసుకునేదని,పామాయిల్ విస్తరణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టి ఉచిత మొక్కలు, ఎరువులు అందించడంతోపాటు ఎడాదికి ఎకరానికి 5,250 రాయితీని నాలుగేళ్లపాటు అందిస్తుందన్నారు. పామాయిల్ తోటల్లో అంతర్ పంటల వల్ల ప్రభుత్వ సబ్సిడీలు ఎక్కువగా రావడంతో పామాయిల్ సాగుకు రైతులు ముందుకు వస్తున్నారన్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికాణి సుజాత కుమారి మాట్లాడుతూ రైతులు పామాయిల్ తోటలు పెంచడానికి నీరు పుష్కలంగా ఉండాలని, ప్రభుత్వం 90 శాతం సబ్సిడీపై ఇస్తున్న డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీరు,ఎరువులు సక్రమంగా పంపిణీ చేస్తే అధిక దిగుబడితో పాటు లాభసాటి ధర వస్తుందని, కూలీల ఖర్చు తగ్గుతుందని తద్వారా రైతుకు అధిక లాభాలు వస్తున్నాయన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడానికి దగ్గర్లో విక్రయ కేంద్రాలు, ఎరువుల విక్రయ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తూ రైతులకు పంటల రాయితీలు,యంత్ర పరికరాలు అందకుండా చేసిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వ్యవసాయానికి చేయూతనిచ్చే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ ని అనుసంధానం చేయడంతో పాటు పామాయిల్ సాగుకు అంతర పంటలకు అధిక సబ్సిడీ ఇస్తుందని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలాపేతం కావాలన్నారు. పలువురు రైతులకు ఉచితంగా ఆయిల్ ఫామ్ మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టాభిరామిరెడ్డి, సర్పంచి దూది కాంతారావు, ప్రకాష్, పెండ్యాల సత్యనారాయణ, మైరెడ్డి గంగాధర్, దాసరి తమన్న దొర, తలగంశెట్టి శ్రీనివాస్, దివ్య, రీని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ముకుందా.. మురారి...

# ఆపిల్ ప్లే స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



**మండపేటటౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ముకుందా ముకుందా మురారి అంటూ ఆనంద పరవశం తో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. మండపేట ఆపిల్ ప్లే స్కూల్లో శనివారం శ్రీ కృష్ణ అష్టమి వేడుకలు ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బలుసు ప్రజ్ఞ మాట్లాడుతూ చిన్నారులకు శ్రీ కృష్ణాష్టమి పండుగ పై అవగాహన కల్పించేందుకు ఉపాద్యాయుల చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. కృష్ణ తత్వం అర్థం అయితే వారి భవిషత్ బంగారు బాట పడుతుందని పేర్కొన్నారు. ఉపాద్యాయులు అనిత, లౌషి క, సుప్రియ,హరిక,దేవ కుమారి లు ప్రదర్శించిన రూపకం ఆకట్టుకుంది. చిన్నారి కృష్ణుడు వెన్న దొంగలించడం, చిన్ని కృష్ణుడు ని చిలిపి చేష్టలు అర్థమయ్యే రీతిలో ప్రదర్శించారు.చిన్నారులు కేరింతలు కొట్టారు. ఉపాద్యాయులు చిన్నారులు గా మారి చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి .సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ప్రజ్ఞ తెలిపారు. చిన్నారులు శ్రీ కృష్ణుడు వేషధారణ లో ప్రదర్శన చేస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో స్కూల్ వ్యవస్థాపకులు గన్ని రంగా రావు( రంగా మాస్టర్), ఉపాద్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ సుఖ వ్యాధులపై

# అవగాహన కలిగి ఉండాలి




**ముమ్మిడివరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ సుఖ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని జనకల్యాణ్ ఔట్రీచ్ స్టాఫ్ సిహెచ్ ప్రశాంతి అన్నారు. ముమ్మిడివరంలో జిల్లా పరి షత్ ప్రభుత్వబాలికల ఉన్నత పాఠశాలలో మీకు తెలుసా ఐఇసి ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్ 2024 లో భాగంగా అమలాపురం జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రీవెన్షన్ యూనిట్ ఆధ్వర్యంలో ముమ్మిడివరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్ పరిమళ అధ్యక్షతన హై స్కూల్ విద్యార్థులకు హెచ్ఐవి / ఎయిడ్స్ లైంగిక వ్యాధులు పై అవగాహనా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జనకళ్యాణ్ ఔట్రీచ్ స్టాఫ్ సి. హెచ్ శాంతి మాట్లాడుతూ కోనసీమ జిల్లా వ్యాప్తంగా నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజషన్ ఆదేశాలమేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ పర్యవేక్షణలో హై రిస్క్ ఏరియాలో హెచ్ఐవి ఎయిడ్స్ లైంగిక వ్యాధులతో పాటు విద్యార్థులకు లైంగిక ఆరోగ్యం పట్ల అవగాహనా నిగ్రహ శక్తీ ఏ విధంగా పెంపొడించుకోవాలి అనే అంశాలుతో పాటు ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించటంలో విద్యార్థుల యొక్క పాత్ర గురించి కుడా అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి కౌన్సిలర్ టి.అంజలి దేవి విద్యార్థులకు హెచ్ఐవి / ఎయిడ్స్ ఏ విధంగా వ్యాపిస్తుంది, నివారణ మార్గాలు మరియు హెచ్ఐవి / ఎయిడ్స్ పట్ల ఉన్న అపోహాలు హెచ్ఐవి / ఎయిడ్స్ వ్యాదికి ఉన్న చీకిత్స విధానాలు హెచ్ఐవి ఎయిడ్స్ విషయంలో యువత పాత్ర హెచ్ఐవి / ఎయిడ్స్ గురించి తెలుసుకోవటానికి ఉన్న నేషనల్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గుంరించి విద్యార్థులకు వివరించారు. జనకళ్యాణ్ టిఐ స్టాఫ్ ఐఇసి పోస్టర్స్‌ను విద్యార్థులచే డిస్ప్లే చేసి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర ద్వాక్రా అంగన్వాడీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మెండి కమల, జనకళ్యాణ్ సిబ్బందిఏ ఎన్ ఏం కె. వెంకట రమణి, పీర్ ఎద్యుకేటర్ గుర్రాల అమల, బాలికల పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా వికాస్ చైర్మన్

# వర్రే పట్టాభి రామన్న మృతి

### ఆశయాలకు అనుగుణంగా నేత్ర దానం...పలువురు సంతాపం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట విద్య వికాస్ విద్య సంస్థల చైర్మన్ వర్రె పట్టాభి రామన్న (87) శనివారం మృతి చెందారు. ఈయనకు ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు. ఈయన కుమార్డు వర్రె సత్యనారాయణ విద్య వికాస్ సంస్థలను నిర్వహిస్తున్నారు. పట్టాభి రామన్న ఆశయాలకు అనుగుణంగా ఆయన నేత్రాలను కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ డాక్టర్ లు ఇక్కడికి వచ్చి తీసుకుని వెళ్ళారు. బోడా వారి వీధి లోని ఆయన నివాసానికి పలువురు చేరుకుని పార్థివ దేహాన్ని సందర్శించారు. నివాళులు అర్పించారు. పట్టాభి రామన్న తొలుత రేషన్ షాపు ను నిర్వహించే వారు. సుదీర్ఘ కాలం ఆయన రేషన్ డీలర్ గా పనిచేశారు. అనంతరం ఆయన కుమార్డు సత్యనారాయణ నిర్వహించే విద్య సంస్థల భాద్యతలు చూసేవారు. విద్యా వికాస్, స్వర్ణ భారతి డిగ్రీ కళాశాల, రవి తేజ ఎలక్ట్రికల్ సంస్థల చైర్మన్ గా ఆయన వ్యవహరిస్తున్నారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి, మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, కాపు సంఘం అధ్యక్షులు జిన్నూరి సత్య సాయిబాబా, టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు తదితరులు సంతాపం ప్రకటించారు.

## అల్లూరి జిల్లా మోతుగూడెం వద్ద

# భారీగా గంజాయి పెట్టివేత



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం వద్ద భారీగా అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. చింతూరు ఏ.ఎస్.పి పంకజ్ కుమార్ మీనా వివరాలను వెల్లడించారు. వివరాల్లోకి వెళితే చింతూరు మండలం మోతుగూడెం వద్ద పోలీస్ స్టేషన్ ఎదురుగా పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అక్రమంగా తరలిస్తున్న 350 కేజీల గంజా యిని మరియు 100 గ్రాముల గంజాయి లిక్విడ్ ను పోలీసులు గుర్తించారు. %ూ 07ఖా% 3969 నెంబర్ గల వాహనంలో గంజాయిని అక్రమంగా తరలిస్తుండడంతో పోలీసులు గంజాయిని గుర్తించారు. పట్టుబడ్డ గంజాయి తో తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రెడ్డి అనే వ్యక్తి వద్ద నుండి మహారాష్ట్రకు చెందిన నలుగురు వ్యక్తులు గంజాయిని కొనుగోలు చేసి మోతుగూడెం శివారు ప్రాంతంలో వాహనంలో లోడ్ చేసి తరలించేందుకు సిద్ధమైన క్రమంలో పోలీసులు గంజాయిని గుర్తించి పట్టుకున్నారు. పట్టుబడ్డ గంజాయి 350 కేజీలు ఉంటుందని దీనితోపాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని గంజాయి అమ్మిన వ్యక్తి రెడ్డి మరియు మహారాష్ట్రకు చెందిన సంతోష్ లు పరారీలో ఉన్నారని ఎస్పీ తెలిపారు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని ఏ.ఎస్.పి వివరాలు వెల్లడించారు పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు 18 లక్షలు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా గంజాయి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని వందరోజుల ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసిందని తెలిపారు అదేవిధంగా ఇకనుండి గంజాయి నిర్మూలనకై నిఘాను పటిష్ట పరుస్తామని తెలిపారు ఇకనుండి ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని నిరంతరం చెక్పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తామని పక్క రాష్ట్ర పోలీసు అధికారులతో సమన్వయమై గంజాయి కేసులలో ఇన్వాల్వ్ అయినవారిని అరెస్టు చేస్తామని అదేవిధంగా కొత్త చట్టం బి.ఎన్.ఎస్ ప్రకారం గంజాయి రవాణాకు పాల్పడుతున్న వారిపై పీడియా కేసులు నమోదు చేస్తామని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ గజేంద్ర కుమార్, మోతుగూడెం ఎస్సై గోపాలరావు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను

# సందర్శించిన కేంద్ర బృందం





**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల శాఖ పరిధిలోని ప్రింటింగ్, మింటింగ్ కార్యకలాపాలను నిర్వహించ డానికి బాధ్యత వహించే సెక్యూరిటీ ప్రింటింగ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కరెన్సీ, బ్యాంకు నోట్లు, సెక్యూరిటీ పేపర్, నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్లు, పోస్టల్ స్టాంపులు, స్టేషనరీ, ప్రయాణ పత్రం (పాస్‌పోర్ట్ వీసా), సెక్యూరిటీ సర్టిఫికెట్లు, చెక్కులు, బాండ్లు, వారెంట్లు, ప్రత్యేక ధృవపత్రాల తయారీ, ఉత్పత్తిలో నిమగ్నమై ఉంది. ఈ సంస్థ ప్రతినిధులుగా ఉన్న ఇండిపెండెంట్ డైరెక్టర్ చిలుకూరి రామ్ కుమార్, డెప్యూటీ మేనేజర్ జెట్టీ రాజు, డెప్యూటీ జనరల్ మేనేజర్ వలవల అనిత అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని శంఖవరం ఐసిడిఎస్ పధకం కార్యాలయం పరిధిలోని కత్తిపూడి, మండపం అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. సెక్యూరిటీ ప్రింటింగ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల నుంచి ప్రతీ అంగన్వాడీ విద్యార్థులకూ ప్రతీ నెలా ఒక కేజీ వేరు శెనగ చిక్కీలు, 200 గ్రాముల నెయ్యిని పోషకాహార లోపం నివారణకు గాను ఆరు నెలలుగా విరాళంగా అందిస్తున్నారు. ఆరు నెలలు పూర్తి అయ్యిన నేపధ్యంలో ఆయా పిల్లల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకు నేందుకు గానూ అంగన్వాడీ బడులను సందర్శిస్తున్న క్రమంలో ఈ బడులను కూడా సందర్శించారు. పోషకాహార లోపం (అండర్ వెయిట్) ఉన్న పిల్లలు బరువు తూకాలను అంగన్వాడీ దస్త్రాలు, అనువర్తనంలోనూ నమోదు చేసిన వివరాలతో సరిపోల్చి చూసి ధృవీకరించు కున్నారు. అనంతరం పిల్లలకు పోషకాహారం అందుతున్న తీరు తెన్నులపై బృందం తల్లులు, అంగన్వాడీ సిబ్బందితోనూ మాట్లాడారు. అందుతున్న పోషకాహారంపై మరిన్ని విషయాలు తెలుసు కున్నారు. పోషకాహారం లోపం నివారణకు అంగన్వాడీ సిబ్బందికి, పిల్లల తల్లులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడిపీఓ. తేపర్తి దేవీరత్న పద్మావతి, ఈఓ. బి.వెంకటరజని, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు ఉన్నారు.

## విజ్ఞాన్‌లో

# కృష్ణాష్టమి వేడుకలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్**

మండపేట ఆలమూరు రోడ్ లోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు గోపికల వేషధారణలో ఆహుతులను అలరించారు. సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా పుట్టు కొట్టే కార్యక్రమంలో చిన్నారులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కృష్ణుడి వేషధారణలో చిన్నారి కృష్ణుల ఉట్టికొట్టే తీరు అందర్నీ అలరించింది. ఈ కార్యక్రమానికి విజ్ఞాన విద్యాసంస్థల డైరెక్టర్ యినపకోళ్ల గణేష్ చౌదరి, ప్రిన్సిపాల్ బాబి, స్కూల్ ఇన్చార్జి నూని శివప్రసాద్ అధ్యాపక సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడం ద్వారా చిన్నారుల్లో మన సంస్కృతి సాంప్రదాయాలు పట్ల గౌరవం పెరుగుతుందని కళాశాల డైరెక్టర్ పేర్కొన్నారు.

## దీర్ఘకాలంగా పనిచేస్తున్న కూనవరం రేంజ్ ఆఫీసర్‌ను

# బదిలీ చేయండి

### చింతూరు డీఎఫ్ఓకు ఎన్‌డిఏ నాయకుల వినతి



**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్ :**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు అటవీ శాఖ సబ్ డివిజన్లో కూనవరం రేంజ్‌లో రేంజర్‌గా దీర్ఘకాలంగా పనిచేస్తున్న మోహిని విజయలక్ష్మిని వెంటనే బదిలీ చేయాలని ఎన్డీఏ నాయకులు చింతూరు డిఎఫ్ ఒ కు శనివారం వినతి పత్రం అందించారు. ఆ వినతి పత్రంలో రేంజర్ మోహిని విజయలక్ష్మి గిరిజన ప్రజల్ని ఇబ్బంది కలిగిస్తునందున ఇక్కడ నుండి ఆమెను బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి పాయం వెంకయ్య, చింతూరు మం డల బిజెపి అధ్యక్షులు రమణారెడ్డి, టీడీపీ చింతూరు మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, యస్.డి అసిఫ్, జనసేన నాయకులు మడివి రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌కు ఆర్థిక సాయం చేసిన

# ఎపిడబ్ల్యూజేఎఫ్

### వై.ఎస్ త్వరగా కోలుకోవాలి

### ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు



**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలైన అభయ్ దినపత్రిక ఎడిటర్ వై శ్రీనివాసరావును కాకినాడ గాంధీ నగర్ అరుణ హాస్పిటల్ నందు ఏపీడబ్ల్యూజేఎఫ్ కాకినాడ జిల్లా బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యుజెఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్, అరుణ హాస్పిటల్ డా.హిమబిందు చేతుల మీదుగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఇటీవల కత్తిపూడి రోడ్డు నందు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలై అరుణ హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్న వై శ్రీనివాసరావు మరింత త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామ న్నారు. వైయస్ మొదటి నుంచి ఏపీడబ్ల్యూజేఎఫ్ కు ఎనలేని కృషి చేశారని, ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చస్త్ర చికిత్స అనంతరం కోరుకుంటున్నారని, మరల యధావిధిగా పూర్తి ఆరోగ్యంతో ఫెడరేషన్ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పుర్రె త్రినాధ్, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం తాలూకా శెట్టిబలిజ సంఘ

# సమావేశంలో పాల్గొన్న మంత్రి సుభాష్



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలోని తాలూకా శెట్టిబలిజ సంఘ సమావేశానికి కార్మిక శాఖ వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగీయులు ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలని రామచంద్రపురంలో గత 30 సంవత్సరాలుగా తాలూకా శెట్టిబలిజ సంఘం ఏ విధమైన అభివృద్ధికి నోచుకోలేదని దానికి అవసరమైన నిధుల కోసం అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల నుండి పోరాడి నిధులు సమకూర్చుకోవాలన్నారు. సంగం రాజకీయ ఒత్తిడిలకు దూరంగా ఉండాలని ఇప్పటివరకు ఉన్న సంఘ పెద్దలు రాజకీయాలకు సంఘాన్ని ఉపయోగించుకున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా తాను అనేక శెట్టిబలిజ సంఘాలను చూశానని అవన్నీ చాలా పటిష్టంగా ఉన్నాయని రామచంద్రపురం శెట్టిబలిజ సంగం మాత్రం ఏ విధమైన అభివృద్ధికి నోచుకోలేదని తాలూకా శెట్టిబలి సంఘ భవనాన్ని చూస్తే అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం తాలూకా శెట్టిబలిజ సంఘ భవనాన్ని పరిశీలించారు. భవనం యొక్క దుస్థితిని చూసి ఆయన ఆవేదన చెంది త్వరలోనే సంఘ భవన అభివృద్ధి కోసం నిధులు సమకూరుస్తానని తెలియజేశారు.

## అమలాపురంలో

# న్యాయ విజ్ఞాన సదస్సు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అమలాపురం జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి వి గౌరీ శంకర్ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్ గంజాయి వంటి మత్తు పదార్థాలు దూరంగా విద్యార్థులు మేలగాలని అన్నారు. భారత న్యాయవ్యవస్థకు సంబంధించిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. అలాగే ఇటీవల కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ చూపిన విద్యార్థులను. ఉద్యోగాలు సంపాదించిన యువతను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కె.వి నరసింహారావు. ప్రిన్సిపాల్ కే మనోహర్. ఏవో కరాటం ప్రవీణ్.వై వరప్రసాద్. కే శ్రావణ్ దిలీప్. బి శ్రీనివాస్. సూర్య కుమారి. హేమ విజిత. జాన్ పాల్. సంసోన్. శ్రీలక్ష్మి. సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు. న్యాయవాదులు భాస్కర్ శాస్త్రి డివిఎస్ బాబి తదితరులుపాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఇన్యుమరేషన్ చేసి

# పరిహారం చెల్లించాలి

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం




**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో నష్టపోతున్న నిర్వాసిత ప్రజానికానికి ఖచ్చితమైన ఇన్నిమరేషన్ చేసి పరిహారాన్ని తక్షణమే చెల్లించాలని నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ పునరావాసం కల్పించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎర్రంపేటలో సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వరదల కాలంలో ముంపుకు గురైన ప్రజల నివాసాలు పంట పొలాలు పరిగణలోకి తీసుకోవాలని ప్రాజెక్ట్ నిర్మాణం సాంకేతిక కారణాల రీత్యా ముంపు అధికంగా లేకుండా చూడాలని కాపర్ డ్యాం నిర్మాణంతో ము%శీ%ప్పు మండలాల్లో ప్రతి ఏటా బ్యాక్ వాటర్ ప్రభావంతో చిన్నపాటి వరదలకే నాలుగు మండలాల్లో ముంపు అధికంగా ఉంటుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 45.72 మీటర్లు ఎత్తు కడితే రాష్ట్రంలో ముంపు ప్రాంతం విపరీతంగా పెరిగిపోవడంతో పాటు పోరుగు రాష్ట్రాలతో సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. 41.15 మీటర్లు దిగువ స్థాయికి కడితే పోరుగు రాష్ట్రాలతో ఈ సమస్య ఉండదని రాష్ట్రంలో ముంపు ప్రాంతం కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి పోలవరం కుడి ఎడమ కాలువల సామర్థ్యాన్ని మరింత పెంచి వెడల్పు చేసి గోదావరిలో వరదలు ఉన్నప్పుడు అధిక నీటిని తీసుకోవడం వంటి ప్రయత్నాలు ఆలోచించాలని నిపుణులు చెబుతున్నా కానీ ప్రభుత్వాలు పెడచవిన పెడుతున్నాయన్నారు. 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టును నిర్మిస్తే భూగర్భంలో పెద్ద మార్పులు జరిగి దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు నిర్వాసితులకు ముంపూ ఏర్పడుతుందన్నారు. వరదల కాలంలో నిర్వాసితులకు ప్రతిసారి మారుతున్న ప్రభుత్వాలు 2000-3000 ఇచ్చి సరిపెడుతున్నారని శాశ్వత పరిష్కారం మాత్రం చూపించడంలో విఫలం అవుతున్నారని అన్నారు. పోలవరం నిర్వాసితులకై ఏజెన్సీ నాలుగు మండలాలతో పాటు ఏడు మండలాలలో కూడా సిపిఎం పార్టీ పోలవరం పోరు పాదయాత్రను జయప్రదంగా నిర్వహించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో సిపిఎం పార్టీ బలోపేతం చేసి దీర్ఘకాలిక సమస్యలు స్థానిక సమస్యలతో పాటు అన్ని రకాల ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని ప్రజా నాట్యమండలి కళాకారుల రంగం కూడా సంసిద్ధం కావాలని దాని కోసం ప్రతి ఒక్కరు కార్యకర్తల ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. తొలుత పార్టీ జెండాను సీనియర్ సిపిఎం నాయకులు మేకల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మర్లపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. అమరులైన పలు సిపిఎం నాయకులు గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు లోత రామారావు, జిల్లా సభ్యులు పూణెం సత్యనారాయణ, మర్లపాటి నాగేశ్వరరావు. గిరిజన సంఘం సిపిఎం నాయకులు మట్ల వాణిశ్రీ, రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్. కొమరం పెంటయ్య, మండల కార్యదర్శి. జిల్లా నాయకులు పల్లపు వెంకట్. ఎంపీపీ కారం లక్ష్మి. పులి సంతోష్, నాయకులు సీసం సురేష్, ఐ వి, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

### వినియోగదారులంతా
# సంఘటితం కావాలి
## జిల్లా ధరల నియంత్రణ కమిటీ సభ్యులు గొట్టిముక్కల



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** వినియోగదారులంతా సంఘటితం కావాలని జిల్లా ధరల నియంత్రణ కమిటీ సభ్యులు గొట్టిముక్కల అనంతరావు పిలుపునిచ్చారు. శనివారం కన్స్యూమర్ వాయిస్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం రూరల్ శంభునగర్ రైతు బజార్లో అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు కచ్చితంగా రసీదు పొందాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ బియ్యం, కందిపప్పులను అందరూ వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా రేషన్ దుకాణాల్లో పేదలకు ఇస్తున్న బియ్యంలో పోషక విలువలు కలిగిన ఫోర్టిఫైడ్ రైస్ ను కలిపి సరఫరా చేస్తున్నారని, ఇటువంటి పోషక విలువలు కలిగిన బియ్యాన్ని బ్లాక్ లో అమ్ముకోవడం చట్టరీత్య నేరమన్నారు. ముఖ్యంగా మన తూర్పుగోదావరి జిల్లాలో కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ నిరంతరం నిత్యవసరాల ధరలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ధరల నియంత్రణకు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం రైతు బజార్ లోని షాపులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ సభ్యులు ధర్నాలకోట వెంకటేశ్వరరావు, అమరవాది రామకృష్ణ, కె. హేమంత్ శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రామకృష్ణ, రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

### సభ్యత్వం నమోదులో ఐ.పోలవరం
# ముందు వరుసలో ఉండాలి
## బి.జె.పి. నాయకులు యాళ్ల దొరబాబు



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఐపోలవరం మండల బిజెపి సమావేశం టి కొత్తపల్లి గ్రామంలో మండల బిజెపి ఉపాధ్యక్షులు ఎస్. శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు హాజరై జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లాలో ఐ పోలవరం మండలం ప్రథమ వరుసలో ఉండాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ళ దొరబాబు అన్నారు ఆగస్టు 31న జిల్లాలో అన్ని పోలింగ్ బూతులు సమావేశాలు జరగాలని వాటర్ లిస్టులో పేర్లు చూసుకుని సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయాలని అన్నారు ఒకటో తారీఖున నరేంద్ర మోడీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తారు దీని తర్వాత జిల్లాలో మూడో తారీఖున జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు ఆధ్వర్యంలో జిల్లా సమావేశం జరుగుతుంది ఈ సమావేశానికి మండలం నుంచి అత్యధికంగా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరవ్వాలని దొరబాబు పిలిపించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు మోకా వెంకట సుబ్బారావు గనిశెట్టి వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ వత్సవాయి రామకృష్ణంరాజు గంధం ఈశ్వరరావు మండల బిజెపి ఉపాధ్యక్షులు దండుప్రోలు శ్రీనివాసు సోషల్ మీడియా ఇన్చార్జ్ ఉద్దేశపు సూరిబాబు బిజెపి మండల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి
# మాట్లాడక పోవడం హాస్యాస్పదం
## సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరావు



**అమలాపురం, విశ్వంవాయిస్ :** ఎన్నికల అనంతరం మొదటిసారి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో ప్రజల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై మాట్లాడకపోవడం హాస్యాస్పదమని సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరావు అన్నారు .ఈ సందర్భంగా ఆయన ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ ఉపాధి హామీ గ్రామసభలు సందర్భంగా జిల్లాకి ఎన్నికల తర్వాత విచ్చేసినటువంటి ముఖ్యమంత్రి ఈ జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడకపోవడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. ప్రధానంగా ఇటీవల కాలంలో తీవ్రమైనటువంటి వరదలతో ఇబ్బందులు పడిన లంక గ్రామాల సమస్యల మీద ఏమీ మాట్లాడకపోవడం బాధాకరమని లంక గ్రామాలు కోతకు గురవుతున్నాయని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఈ గ్రామాలలో రివిట్మెంట్ వాల్ నిర్మాణం చేపట్టాలని ఏళ్ల తరబడి డిమాండ్ ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి ఏమీ మాట్లాడకపోవడం బాధాకరమన్నారు రివిట్మెంట్ వాల్ నిర్మాణానికి తక్షణం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే గోదావరి ఏటుగట్టు ఆధునీకరణ పనులు చేపట్టాలని జిల్లాలలో ప్రధానమైనటువంటి పంట కాలువలు డ్రైన్లు ఆధునీకరణ చేపట్టాల్సినటువంటి అవసరం ఉందని దీనిపై కూడా ముఖ్యమంత్రి ఏమీ మాట్లాడకపోవడం అర్థం కావడం లేదని వ్యవసాయ ఆధారిత జిల్లాగా ఉన్నటువంటి అంబేద్కర్ కోనసీమ జిల్లా రైతాంగం అనేక సందర్భాలలో డ్రైనేజీ వ్యవస్థను ఆదునీకరణ చేయాలని కోరుతున్నప్పటికీ వీటి పైన మాట్లాడకపోవడం ఏమిటని తక్షణం డ్రైనేజీ వ్యవస్థ ను గొదావరి ఏటి గట్టు ఆదునీకరణ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేసారు. జిల్లాలలో అనేక ప్రాంతాలలో స్లూయిజ్ ల నిర్మాణం లేక రైతాంగం చేతికి వచ్చిన పంట ముంపు బారిన పడుతున్నారని స్లూయిజ్ ల నిర్మాణం చేప్పట్టేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ పథకం ద్వారా సిసి రోడ్ల, డ్రైన్లు నిర్మాణం పేరుతో కూలీలను పనులు లేకుండా చేయడం ప్రభుత్వానికి తగదను దీనివల్ల మెటీరియల్ కాంపోనెంట్ పెరికి కూలీలకు పనులు లేకుండా పాతాయని యంత్రాలతో పనులు చేయిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాభివృద్ధిలో భాగం మౌలిక వసతులు కల్పించాలని ఉపాధి హామీ కూలీలకు చేయగలిగే మట్టిపనులు నేటికీ జిల్లాలో లివింగ్ కి నోచుకోకుండా 90 శాతం ఇళ్ల స్థలాలు ఉన్నాయని వాటన్నింటినీ ఉపాధి హామీ పథకంలో పెట్టడం ద్వారా కూలీలకు ఘననీయంగా ఉపాధి హామీ పనులు దొరుకుతాయని గ్రామాల లింక్ రోడ్లు డ్రైన్లు మురుగు కాలువలు వంటకాలు అభివృద్ధి ఇలాంటి పనులు ఉపాధి హామీ పథకం ద్వారా చేయించాలని డిమాండ్ చేశారు. చాలా గ్రామాల్లో స్మశాన వాటికలు లేవని ఉన్న స్మశాన వాటికలు లెవెలింగ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటన్నింటినీ ఉపాధి హామీ పథకం ద్వారా లెవెలింగ్ చేయించాలని కారెం వెంకటేశ్వరరావుడిమాండ్ చేశారు.



### యువతకు ఉపాధి అవకాశాలు
# కల్పించడమే లక్ష్యం
## కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశా కల్పించడమే తమ లక్ష్యమని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ స్థానిక జనసేనపార్టీ ఇంచార్జ్ మర్రెడి శ్రీనివాస్ ప్రోద్బలంతో జిల్లా సంయుక్త కలక్టర్ పర్యవేక్షణలో 40 కంపెనీలు, 2500 ఉద్యోగ అవకాశాలతో పిఠాపురం టౌన్ నందు ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ లో మెగా జాబ్ మేళా జిల్లా వికాస సంస్థ ఆద్వర్యంలో చాలా ఘనంగా జరిగింది. సుమారు 2700 మంది పైగా నిరుద్యోగులు పాల్గొనగా 783 మంది పైగా నిరుద్యోగులకు నియామక పత్రాలు అందజేసి వారిని అభినందించారు. భవిష్యత్ లో మరెన్ని జాబ్ మేళాలు నిర్వహించి అనేక అవకాశాల కల్పించడం జరుగుతుంది అని అన్నారు. ఈ ఉద్యోగ మేళాకు కాకినాడ జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నిరుద్యోగులు, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

### సర్ సివి రామన్ స్కూల్ నందు
# కృష్ణాష్టమి వేడుకలు



**అమలాపురం, విశ్వంవాయిస్ :** అమలాపురం సర్ సివి రామన్ స్కూల్ నందు కృష్ణాష్టమి వేడుకలుఅంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలందరూ కృష్ణుడు గోపిక వేషధారణలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లయన్ శ్రీ రవణం వేణుగోపాలరావు, పిల్లలకు శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్వైస్ ప్రిన్సిపల్ పెద్దిరాజు ఉపాధ్యాయ ఉపాధ్యాయు నిలందరూ పాల్గొన్నారు.

### వినియోగదారులంతా
# సంఘటితం కావాలి
## జిల్లా ధరల నియంత్రణ కమిటీ సభ్యులు గొట్టిముక్కల



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వినియోగదారులంతా సంఘటితం కావాలని జిల్లా ధరల నియంత్రణ కమిటీ సభ్యులు గొట్టిముక్కల అనంతరావు పిలుపునిచ్చారు. శనివారం కన్స్యూమర్ వాయిస్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం రూరల్ శంభునగర్ రైతు బజార్లో అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు కచ్చితంగా రసీదు పొందాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ బియ్యం, కందిపప్పులను అందరూ వినియోగించు కోవాలన్నారు. ముఖ్యంగా రేషన్ దుకాణాల్లో పేదలకు ఇస్తున్న బియ్యంలో పోషక విలువలు కలిగిన ఫోర్టిఫైడ్ రైస్ ను కలిపి సరఫరా చేస్తున్నారని, ఇటువంటి పోషక విలువలు కలిగిన బియ్యాన్ని బ్లాక్ లో అమ్ముకోవడం చట్టరీత్య నేరమన్నారు. ముఖ్యంగా మన తూర్పుగోదావరి జిల్లాలో కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ నిరంతరం నిత్యవసరాల ధరలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ధరల నియంత్రణకు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం రైతు బజార్ లోని షాపులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ సభ్యులు ధర్నాలకోట వెంకటేశ్వరరావు, అమరవాది రామకృష్ణ, కె. హేమంత్ శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రామకృష్ణ, రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

### కార్మికుల గురించి మాట్లాడే హక్కు
# జగన్ మోహన్ రెడ్డికి లేదు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కార్మికుల గురించి మాట్లాడే హక్కు మాజీ ముఖ్యమంత్రి జగన్ కు లేదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు. శనివారం రామచంద్రపురం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ విశాఖపట్నంలోని ఎస్ఎన్సియా కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో క్షతగాత్రులను తక్షణమే పరామర్శించి వారికి కార్పొరేటు ఆసుపత్రుల్లో వైద్యం అందించడం జరిగిందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎల్జి పాలిమర్స్ ప్రమాదంలో మృతులకు మాత్రము కోటి రూపాయలు ఇచ్చి, గాయపడిన వారికి తీవ్రంగా గాయపడిన వారికి తీవ్ర అన్యాయం చేసారని వాపోయారు. వాళ్ళకు తక్కువ పరిహారం అందించారని కానీ నేడు కూటమి ప్రభుత్వం మృతి చెందిన వారికి కోటి రూపాయలు తీవ్రంగా గాయపడిన వారికి 50 లక్షలు,పాక్షికంగా గాయపడిన వారికి పాతిక లక్షలు వంతున పరిహారం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల నిధిని దారిమల్లించి కార్మికుల పొట్ట కొట్టిన చరిత్ర వైసీపీదని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులతో సహా కార్మికులందరూ సరైన బీమా వైద్య ఇతర సదుపాయాలు అందించకుండా కార్మికుల ఉసురుపోసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో ఎక్కడా ఒక కర్మాగారాన్ని కూడా తీసుకురాకుండా యువతకు ఉపాధి లేకుండా చేశారని ఎద్దేవా చేశారు. కియా మోటార్స్ తదితర పారిశ్రామికవేత్తలను బెదిరించిన చరిత్ర వైసీపీదని విమర్శించారు. కార్మికుల భవిష్యత్తు భద్రత కరువై తీవ్ర ఇబ్బందులు వైసీపీ ప్రభుత్వంలో ఎదుర్కొన్నారన్నారు కార్మికులను అన్ని విధాల ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి అవినీతిపై దృష్టి సారించి రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం దోచుకు తిందని అన్నారు. చిత్తశుద్ధిలేని జగన్ అండ్ కొ టిమ్ కార్మికులు గురించి మాట్లాడే హక్కు లేదని విమర్శించారు.

### జక్కంపూడి రాజాకు
# డాక్టర్ గూడూరి శుభాకాంక్షలు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైయస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియ మితులైన వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజాకు రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ శనివారం శు భాకాంక్షలు చెబుతూ పుష్పగుచ్చం ఇచ్చి దుశ్శాలువాతో అభినందించారు. సరైన సమయంలో సరైన బాధ్యతలు అప్పగించినట్టుగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం చేసేందుకు ప్రజాపక్షాన పార్టీని పునరంకితం చేసేందుకు జక్కంపూడి రాజా సమర్థవంతమైన సేవలు అందిస్తూ యువజన విభాగం పటిష్టవంతానికి నాయకత్వాన్ని అందిస్తారని డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక అభినందించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా, సతీమణి డాక్టర్ జక్కంపూడి రాజశ్రీ లను సాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజాకు శుభాకాంక్షలు తెలియ జేసిన వారిలో వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక,మైనార్టీ సెల్ ఆరిఫ్, ఇన్నీసు పేట అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గుత్తుల భాస్కర్ తదితరులు ఉన్నారు.


### అసత్య ఆరోపణలు చేసిన అధికారినిపై
# శాఖపరమైన చర్యలు తీసుకోవాలి
## రాజానగరం టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు కొమ్ము సత్తిబాబు డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తనపై నిరాధారమైన, అసత్య ఆరోపణలు చేస్తున్న మహిళా సమైక్య అధికారిణి హేమ నాగలక్ష్మిరెడ్డిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని రాజానగరం టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కొమ్ము సత్తిబాబు డిమాండ్ చేశారు. శనివారం రాజమండ్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమస్యల ఆయన మాట్లాడుతూ రాజానగరం నియోజవర్గం పరిధిలోని జి.ఎర్రం పాలెం తదితర మూడు గ్రామాలలో మహిళా సమైక్యలకు సంబంధించిన 65 లక్షల రూపాయల గోల్మాల్ అయిందని పేర్కొన్నారు. దీనిపై శాఖపరమైన విచారణ కొనసాగుతుందని అన్నారు. ఈ నిధులను బీసీ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తి గోల్మాల్ చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనలో దళిత సామాజిక వర్గానికి చెందిన 9 మంది యానిమేటర్లను విధుల నుంచి తొలగించారని తెలిపారు. ఈ సంఘటనలో సిసి ట్రాన్స్ఫర్ అయ్యారని ఆయన స్థానంలో జూనియర్ సీసీ ని నియమించినట్లు తెలిపారు. దీనిపై సీనియర్ సిసి నియమించాలని తాను కోరానని అయితే ఈ సంఘటనలో తనపై కక్ష పెంచుకొని తాను వేధింపులకు గురి చేస్తున్నట్లు అనిపిస్తుంది. ఫిర్యాదు చేశారని తెలిపారు. నాపై నిరాధారమైన ఆరోపణ చేస్తున్నారని వివరించారు. కుట్రపూరితంగా తనపై జరుగుతున్న నిరాధారమైన ఆరోపణపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్లో
# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**రాజానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజానగరం మండలం సంపత్ నగరం గ్రామంలో రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ డా.టి.కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఉమామహేశ్వరి, డైరెక్టర్ టి. స్వరూప్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ టి.వి.డి.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా చిన్నారులకు సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగించడం కోసం ఈ వేడుకలు నిర్వహిస్తూంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వివిధ వేషధారణలతో ,తమ ఆటపాటలు, భగవద్గీత శ్లోకాలు,ఉట్టి ఉత్సవం,మరియు కృష్ణుని వైభవాన్ని తెలియజేస్తూ స్కిట్స్ వంటి వివిధ కార్యక్రమాల ద్వారా చిన్నారులు అలరింప చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుడ్ కేర్ హెల్పింగ్ సొసైటీ సభ్యులు కావూరి సురేష్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు

**గుడ్ కేర్ హెూమ్‌లో భోజనాలు, పళ్ళు, స్నాక్స్ వితరణ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమండ్రికి చెందిన గుడ్ కేర్ హెల్పింగ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, న్యాయవాది కావూరి సురేష్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా గుడ్ కేర్ హెూమ్ వృద్ధాశ్రమంలో ఆశ్రమ అధినేత కావూరి వరలక్ష్మి నేతృత్వంలో ఆశ్రమంలో ఉండే వృద్ధులకు భోజనాలు, రకరకాలైన స్నాక్స్, ఫలములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కావూరి వరలక్ష్మి మాట్లా డుతూ ఇటువంటి కార్యక్రమాలు పేదల ఆశ్రమంలో జరుపు కోవడం మహానందమని, అనేకులకు మార్గదర్శకం కావడం భాగ్య మని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావూరి వరలక్ష్మి, ఆశ్రమ సిబ్బంది కృప, ఆశ్రమ నివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన జర్నలిస్ట్‌కు ఆర్థిక సహాయం చెక్కు అందజేత



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలైన అభయ్ దినపత్రిక ఎడిటర్ వై.శ్రీనివాసరావును కాకినాడ గాంధీ నగర్ అరుణ హాస్పిటల్ నందు ఏపీడబ్ల్యూజేఎఫ్ కాకినాడ జిల్లా బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యుజిఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్, అరుణ హాస్పిటల్ డా.హిమబిందు చేతుల మీదుగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఇటీవల కత్తిపూడి రోడ్డు నందు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలై అరుణ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న వై.శ్రీనివాసరావు మరింత త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు. వైయస్ మొదటి నుంచీ ఏపీడబ్ల్యూజేఎఫ్ కు ఎనలేని కృషి చేశారని, ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై శస్త్ర చికిత్స అనంతరం కోరుకుంటున్నారని, మరలా యధావిధిగా పూర్తి ఆరోగ్యంతో ఫెడరేషన్ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పుర్రె త్రినాధ్, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవివేకానంద స్కూల్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపనలో మంత్రి సుభాష్



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణం శ్రీ సిటీ నందు నూతనంగా నిర్మించే శ్రీ వివేకానంద స్కూల్ భవన నిర్మాణ కార్యక్రమానికి భూమి పూజ చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్.మంత్రి సుభాష్ మాట్లాడుతూ శ్రీ వివేకానంద విద్యాసంస్థలు ప్రారంభించి 34 సంవత్సరాలు అయిందని విద్య రంగంలో సాంకేతికపరంగా చోటు చేసుకుంటున్నా అధునాతన పరిజ్ఞానానికి అనుగుణంగా మార్పు చెందుతూ ముందుకు వెళ్లాలని శ్రీ వివేకానంద కరస్పాండెంట్ సరోజినికి అభినందనలు తెలియజేశారు. అనంతరం వివేకానంద. కరస్పాండెంట్ సరోజినీ మాట్లాడుతూ 1992లో మొట్టమొదటి సారిగా కాకినాడలో తమ స్కూలు స్థాపించడం జరిగిందన్నారు. అతికోద్ది కాలంలో ఇంద్రపాలెం, మధురానగర్,సామర్లకోట, రాయవరం, రామచంద్రాపురం లోతమ బ్రాంచ్ లను స్థాపించడం జరిగిందన్నారు.మా యొక్క అన్ని బ్రాంచులు సొంత భవనాల్లో ఉన్నాయి అని ఒక రామచంద్రపురం బ్రాంచ్ మాత్రమే ప్రైవేట్ భవనం లో ఉందని కొద్ది కాలంలోనే నూతన భవనం నిర్మించి విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, వివేకానంద విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ వెంకటేశ్వరరావు,డైరెక్టర్ శైలుసా,అకాడమిక్ డీన్ వికాసా,ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 8 నుంచి 11వరకు 78వ నేషనల్ మెగా బ్యాడ్మింటన్ పోటీలు

**ఎమ్మెల్యే, ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సెప్టెంబర్ 8నుంచి 11వ తేదీ వరకు నాలుగు రోజులపాటు రాజమండ్రిలో 78వ నేషనల్ మెగా బ్యాడ్మింటన్ 2024 ఈవెంట్ జరుగుతుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే, ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడించారు. ఈ ఈవెంటుకి జాతీయ క్రీడాకారులు 150మంది వరకు వస్తున్నారని, వీరందరికీ అన్ని రకాల సౌకర్యాలను కమిటీ ఏర్పాటుచేస్తోందని చెప్పారు. స్థానిక నారాయణపురం ఆర్ఎంసీ ఇండోర్ షటిల్ కోర్టులో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందరినీ ఇందులో భాగస్వామ్యం చేసి, ఎక్కడా లోటు లేకుండా చేయాలని చూస్తున్నామన్నారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు, మంత్రులు ఏం రామ్ ప్రసాద్, కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తదితరులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. రెండు దశాబ్దాల తర్వాత నిర్వహించే ఈ టోర్నమెంట్ కి పార్టీలకతీతంగా పెద్దలందరూ సహకరించాలని కోరారు.ఆర్గనైజింగ్ కమిటీని కూడా వేశామని,వారంతా బాధ్యతగా భావించి, అందరినీ కలుపుకుంటూ,టోర్నీ విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. పారదర్శకంగా జడ్జిమెంట్ ఇస్తూ, టోర్నీని విజయవంతం చేయడానికి కమిటీ కృషి చేస్తుందన్నారు.గతంలో తెలంగాణలో పుల్లెల గోపీచంద్ అకాడమీకి అప్పటి ఉమ్మడి ఎపి సీఎం చంద్రబాబు స్థలం కేటాయించి ప్రోత్సాహకాలు ఇచ్చారని గుర్తు చేశారు. 2002లో నేషనల్ టోర్నీ కూడా ఉమ్మడి ఏపీలో నిర్వహించారని తెలిపారు. 2027లో కూడా ఏపీలో నేషనల్ గేమ్స్ నిర్వహించడానికి కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. రాజమండ్రిని కూడా స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతామని, ఎన్నికల్లో చెప్పినట్లు చేసి చూపిస్తామని తెలిపారు.ఇందులో భాగంగా నూతనంగా ఏర్పాటు కాబోయే ఎపి క్రికెట్ అసోసియేషన్ కార్యవర్గం రాజమండ్రిలో వుమెన్ క్రికెట్ అకాడమీని ఏర్పాటు చేయడానికి సూత్రప్రాయంగా



అంగీకరించిందని ఎమ్మెల్యే వాసు చెప్పారు. అలాగే త్వరలోనే మల్టి పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కూడా ప్రారంభం చేస్తుకోబోతున్నామన్నారు. దీంతో పాటు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ గ్రౌండ్ కూడా ఎప్పటి నుంచో కోరికగా ఉండిపోయిందని ఎమ్మెల్యే వాసు చెబుతూ, దీన్ని కూడా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కి ఎంతోమంది క్రీడాకారుల కోరికగా చెబుతున్నామని ఆయన తెలిపారు. నైపుణ్యం గల ఎంతోమంది క్రీడాకారులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. బాట్మెంటేన్ అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ అంకం చౌదరి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ కు జాతీయ స్థాయి క్రీడాకారులు హాజరవుతారని తెలిపారు. పీవీ సింధు, పుల్లెల గోపిచంద్, వెంకట్ వంటి జాతీయ స్థాయి క్రీడా కారులు హాజరవుతారని పేర్కొన్నారు. వచ్చే క్రీడాకారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచిన వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని వివరించారు. మీడియా సమావేశంలో ఆర్గనైజింగ్ కమిటీ సెక్రటరీ కొత్తపల్లి బాలసుబ్రహ్మణ్యం (బాలు),మెంబర్స్ అత్తి సత్యనారాయణ (అనుశ్రీ), యిన్నమూరి దీపు,ఎం ఎస్ బి శంకర్, అలవల రాంబాబు,బి వెంకట్,ఎస్ పోలరాజు, డాక్టర్ సివిఎస్ రెడ్డి, కామి నాగేశ్వరరావు,యు సత్యనారాయణ, బొమ్మన రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీ ద్వారంపూడి జైలుకి వెళ్లడం ఖాయం



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రశాంత కాకినాడ నగరంలో అక్రమాలు, అన్యాయాలు, భూ కబ్జాలు, దోపిడీలు చేసిన కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి త్వరలోనే జైలుకి వెళ్ళడం ఖాయమని కాకినాడ సిటీకి చెందిన టీడీపీ నేతలు తెలిపారు.గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి ఎన్నో అరాచకాలు చేయడంతో పాటు దొంగ బియ్యం అక్రమ ఎగుమతి, గంజాయి ఇతర మాదకద్రవ్యాలు వ్యాపారాలను చేసి ప్రోత్సహించి ఎంతో మంది యువత జీవితాలను నాశనం చేశారంటూ వారు ద్వారంపూడిపై ధ్వజమెత్తారు. శనివారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీలు విలేకరులతో సమావేశం నిర్వహించి ద్వారంపూడి నాలుగు రోజుల క్రితం సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండ బాబు), టీడీపీ ప్రభుత్వంపై గగ్గోలు పెడుతూ రాసిన లేఖపై వారు స్పందించారు. ఈ సందర్భంగా వీరు, రమేష్, బాలాజీలు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లు వైకాపా పాలనలో ద్వారంపూడి కాకినాడను పోర్టును ఎన్నో అక్రమాలకు కేంద్రంగా చేసుకొని తన వ్యాపారాలను కొనసాగించేవారున్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత దొంగ బియ్యం ఇతర మాదకద్రవ్యాలు ఎగుమతి కాకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో అతను గగ్గోలు పెడుతున్నారని చెప్పారు కాకినాడ పోర్టులో అక్రమ రవాణా జరగకుండా తాము చెక్ పోస్ట్ చేయగా, కార్యక్రమాలు పోర్టులో చురుగ్గా సాగేందుకు మరో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పోర్టు పేరు ప్రఖ్యాతలు పెంచుతామన్నారు. పోర్టులో కార్మికులకు నష్టం జరుగుతుందంటూ ద్వారంపూడి లేఖ రాయడం హాస్యాస్పదమన్నారు. త్వరలోనే ద్వారంపూడి అతను అరాచకాలను బహిర్గతం పరుస్తామన్నారు. ద్వారంపూడి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి తమ కార్యకర్తల ఇళ్లను కూల్చారని, టీడీపీ జిల్లా కార్యాలయంపై దాడి చేశారని, జన సైనికులను రాళ్లతో కొట్టించారని చెప్పారు. నాడు ద్వారంపూడి చేసిన అక్రమాలను ఆరోపించామని నేడు వాటిని ఆధారాలతో జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తమ నేత కొండబాబు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు, యువ నేత లోకేష్, జనసేనాని పవన్ కళ్యాణ్ వంటి వారిపై నోటు దురుసుగాను, వ్యక్తిగతంగా విమర్శించిన ద్వారంపూడిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి పెట్టమని చట్టపరంగా చర్యలు చేపడతామన్నారు. ఎన్నో అక్రమాలు చేసిన ద్వారంపూడి అతని అనుచరులను కాకినాడలో గుడ్డలు విప్పించే పరిస్థితి వస్తుందని వీరు, రమేష్, బాలాజీలు చెప్పారు. గడచిన 5 ఏళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వ నాశనం చేసిన వైసీపీ, జగన్ ప్రభుత్వం వారి నాయకులు మూడు నెలల పాలన పూర్తి కాని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గు చేటంటూ వీరు, రమేష్, బాలాజీలు హేళన చేశారు.

## మాతృ భాషపై ప్రావీణ్యానికి ఇలాంటి పుస్తకాలు అవసరం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నరసాపురం శ్రీ వై ఎన్ కళాశాల రిటైర్డ్ తెలుగు శాఖాధిపతి డాక్టర్ అరిపిరాల నారాయణ రావు ఆరేళ్లపాటు శ్రమించి తెలుగులో మొదటి అంత్యానుప్రాస నిఘంటువు రూపొందించారు. ఈ పుస్తక ఆవిష్కరణ మహెూత్సవం శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రకాశం నగర్ ధర్మంచర కమ్యూనిటీ హాలులో సుహృన్మండలి పక్షాన నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ (ఇంచార్జి) డాక్టర్ వై. శ్రీనివాస రావు పుస్తకావిష్కరణ చేసారు. రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్య అతిధిగా పాల్గొంటూ, అవధానం , పద్యం వంటి ఎన్నో సాహిత్య ప్రక్రియలున్న తెలుగు భాషలో అంత్యానుప్రాస నిఘంటువు ను డా అరిపిరాల నారాయణరావు రూపొందించడం అభినందనీయమన్నారు. తెలుగు భాషపై పట్టు, ప్రావీణ్యం ఉండాలంటే ఇలాంటి పుస్తకాల అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అంత్యానుప్రాస ప్రయోగంతో శ్రోతలను మంత్రముగ్దులను చేసే ఎం వెంకయ్యనాయుడు లాంటి వాళ్ళు ఈ పుస్తకావిష్కరణ సమయంలో ఇక్కడ ఉంటె అద్భుతంగా ఉంటుందన్నారు. . ఇంతమంది పండితులు, పెద్దల నడుమ వేదికపై తాము కూర్చోవడం కంటే శ్రోతగా కూర్చుని వినడం బాగుంటుందని అన్నారు. భావితరాలకు మన భాష మాధుర్యాన్ని తెలియజేయడానికి ఇలాంటి నిఘంటువులు దోహదం చేస్తాయన్నారు. ఆంగ్లభాష నేర్చుకుంటేనే భవిష్యత్తు ఉంటుందన్న ద్రవిడ భాష కూటమికి తెలుగు భాష సంబంధం ఉందని, దేశంలోని ఆరు శాస్త్రీయ భాషల్లో తెలుగు ఒకటని, అత్యధికంగా మాట్లాడే స్థానిక భాషల్లో తెలుగు 14వ స్థానంలో ఉందని ఎంపీ పురందేశ్వరి ప్రస్తావించారు. నన్నయ భారతాన్ని ఆంధ్రీకరించిన తెలుగు సాహిత్యానికి వెయ్యేళ్ళ కు పైగా చరిత్ర ఉందన్నారు. గణితానికి సంబంధించి ఒక శాస్త్రీయ గ్రంధం మన తెలుగులోనే ఉందని ఇటీవల తనకు తెల్సిందని ఎంపీ పురందేశ్వరి పేర్కొంటూ, పావులూరి మల్లన్న సార సంగ్రహం గణితం అనే పుస్తకాన్ని గణితాన్ని శాస్త్రీయంగా ఆవిష్కరించారని అన్నారు. ఈమధ్య కాలంలో ఆంగ్లానికి పెద్దపీట వేస్తూ మాతృ భాషను మరిచిపోతున్న పరిస్థితి ఏర్పడుతోందని ఆమె పేర్కొన్నారు. వెంకయ్య నాయుడు ఒకానొక సందర్భంలో మాతృభాష కంటిచూపు లాంటిందని, పరభాష కళ్ళజోడు వంటిదని చెప్పిన విషయాన్ని ఆమె ప్రస్తావిస్తూ, కంటిచూపు లేకుంటే కళ్ళజోడు వలన ఉపయోగం ఏమీ ఉండదన్నారు. మాతృభాషతో మనకున్న అవినాభావ సంబంధం కాపాడుకోవాలని ఎంపీ పురందేశ్వరి అన్నారు. మనసంస్కృతితో మనకున్న సంబంధం భాష వల్లే బలోపేతం అవుతుందని



ఎందుకంటే మన సంస్కృతిని సాహిత్యంలో సాహిత్యకారులు పొందుపరిచారని ఆమె గుర్తుచేశారు. మాతృ భాషమీద పట్టు కోల్పోతే మన సంస్కృతితో తెగతెంపులు చేసుకున్నవాళ్ళం అవుతామని ఆమె హెచ్చరించారు. మనదైన సంస్కృతితో బంధం నిలబెట్టుకోడానికి మధురమైన మాతృ భాషను కాపాడుకోవాలని ఎంపీ పురందేశ్వరి పిలుపు నిచ్చారు. అంత్యాను ప్రాస వంటి చక్కటి సాహితీ ప్రక్రియలను చేసుకుంటూ మన మధురమైన తెలుగు భాషను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిధిగా పాల్గొంటూ, చక్కటి భాష మాట్లాడ్డానికి, భాషపై పట్టు సాధించడానికి ఎన్నో విషయాలు తెలుసుకోడానికి డాక్టర్ అరిపిరాల నారాయణరావు రూపొందించిన అంత్యానుప్రాస నిఘంటువు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్గించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వేటగాడు సినిమాలో జంధ్యాల రాసిన ప్రాస డైలాగులు , సినిమా పాటల్లోని అంత్యానుప్రాస గురించి ఆయన ప్రస్తావించారు. ముందుగా అందరూ మాతృభాష నేర్చుకోవాలని, ఆతర్వాతే మిగిలిన భాషలు నేర్చుకోవాలన్నారు.ఆంగ్ల భాష నేర్చుకుంటేనే భవిష్యత్తు ఉంటుందన్న విధానంలో గత ప్రభుత్వం వెళ్లిందని అయితే తమ ప్రభుత్వం మాతృభాషకు పెద్దపీట వేస్తుందని ఆయన చెప్పారు.

ఈ సభకు రాష్ట్రపతి పురస్కార గ్రహీత, మహామహెూపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి అధ్యక్షత వహిస్తూ, విశ్రాంత జీవనంలో ఉంటూ శ్రీ గౌతమీ ప్రాంతీయ గ్రంధాలయంలో 1960కి పూర్వం గల పుస్తకాలను డిజిటలైజ్ చేసిన డాక్టర్ అరిపిరాల నారాయణరావు తెలుగు భాషలో అంత్యానుప్రాస నిఘంటువు రూపొందించి మహెూపకారం చేసారని ప్రశంసించారు.

మల్కిపురం డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డా. పొన్నపల్లి శ్రీరామారావు సమీక్ష చేసి ఆకట్టుకున్నారు. రాష్ట్రపతి పురస్కార గ్రహీత డా కర్రి రామారెడ్డి మాట్లాడుతూ ఇంతపెద్ద ప్రక్రియ చేపట్టిన డా అరిపిరాల ఎప్పుడూ బయటకు చెప్పకపోవడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. ఈ పుస్తకాన్ని డిజిలైజ్ చేసి పెడితే చాలామందికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అలాగే శ్రీ గౌతమీ ప్రాంతీయ గ్రంధాలయంలో డిజిటలైజ్ చేసిన పుస్తకాలను ప్రభుత్వ వెబ్ సైట్ లో పెట్టేలా చూడాలని ఆయన కోరారు. మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ కుమార్, మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు, నరసాపురం శ్రీ వై.ఎన్. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా చినమిల్లి సత్యనారాయణ రావు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. తొలి పుస్తకాన్ని కంటిపూడి సర్వారాయుడు కొనుగోలుచేసారు.

పెరుమాళ్ళ రఘునాథ్ స్వాగతం పలుకగా, నన్నయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసరు తలారి వాసు రచయితను పరిచయం చేసారు. డాక్టర్ అరిపిరాల నారాయణరావు దంపతులను ఈ సందర్భంగానిర్వాహకులు,అతిథులు ఘనంగా సత్కరించగా, పలువురు పూలమాలలతో ముంచెత్తారు. అతిథులను సత్కరించారు.తలారి వాసు వందన సమర్పణ చేసారు.డాక్టర్ టి పతంజలి శాస్త్రి,మేడిశెట్టి తిరుమల కుమార్, తుమ్మిడి విజయకుమార్, దినవహి బాపిరాజు,జోరా శర్మ, బొమ్ముల దత్తు, అడబాల రామకృష్ణ, యానాపు ఏసు,డాక్టర్ అరిపిరాల కుటుంబ సభ్యులు, పలువురు సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

## రాజమండ్రి విమానాశ్రయానికి టంగుటూరి నామకరణం చెయ్యాలి

**ఏం.పీ దగ్గుబాటి పురందేశ్వరికి వినతిపత్రం అందజేత**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి విమానాశ్రయానికి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం నామకరణంతో ఒక సముచిత స్థానం లభిస్తుందని ఆంధ్ర కేసరి యువజన సమితి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందరేశ్వరికి శనివారం నాడు ఓ వినత పత్రం సమర్పించింది. రాజమండ్రిలో ఆమె కార్యాలయంలో కలిసిన సమితి అధ్యక్షులు దేసిరెడ్డి బలరామనాయుడు, ప్రధాన కార్యదర్శి మాదిరాజు శ్రీనివాస్, కోశాధికారి కుడిపూడి సునీల్ గౌతమ్ లో ఈ వినతి పత్రాన్ని ఆమెకు అందజేశారు.ఎప్పటినుంచో ఈ ప్రతిపాదన ఉన్నప్పటికీ గత ప్రభుత్వాలు విస్మరించాయని పేర్కొన్నారు. తప్పనిసరిగా ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్తానని మిగిలిన వారందరితోటి మాట్లాడతానని పురందరేశ్వరి సమితికి హామీ ఇచ్చారు. విమానయాన మంత్రి తోను ఇతర మంత్రులతోనూ ఈ విషయాన్ని ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు.

## ఇసుక ధరలు సక్రమంగా అమలు చేయాలి

**జేసీ రాహుల్ మీనా**



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన ఉచిత ఇసుక పంపిణీకి సంబంధించి జిల్లాలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలు సక్రమంగా అమలు చేయాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక విధానం-2024 అనుసరించి శనివారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని శనివారం కాకినాడలోని కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా రెవిన్యూ, మైనింగ్, ట్రాన్స్ పోర్ట్ అధికారులు, లారీ యూనియన్ల ప్రతినిధులతో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో ఇసుక రవాణా, వాహనాల చార్జీలు, వినియోగదారునికి ఇసుక కొనుగోలు ధరలు నిర్ణయించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ పోర్ట్ అధికారులు కాకినాడ జిల్లాలో వివిధ రకాల వాహనాల ఇసుక రవాణా ఛార్జీలను వివరించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ జిల్లాలో పెద్దాపురం స్టాక్ పాయింట్ వద్ద ఏడు వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన ఉచిత ఇసుక పంపిణికి సంబంధించి జిల్లాలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలు సక్రమంగా అమలు చేయాలని ఆయన తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్ల నుంచి ఇసుక బుక్ చేసుకునే విధంగా కొన్ని స్టాక్ పాయింట్లను గుర్తించి, త్వరలోనే తెలియజేస్తానని జేసీ రాహుల్ మీనా తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి తిప్పేనాయక్, డీడీ మైన్స్ ఈ నరసింహ రెడ్డి, ట్రాన్స్ పోర్ట్ అధికారులు, లారీ యూనియన్ల, అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బికినీలో లేడీ బాడీ బిల్డర్


తైక్వాండో లో ప్రావిణ్యం పొందిన పూజా భలేకర్ రామ్ గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన ఎంటర్ ది గర్ల్ డ్రాగన్ సినిమా ద్వారా పరిచయం అయ్యింది. ఎంటర్ ది గర్ల్ డ్రాగన్ సినిమాతో హిందీ, తెలుగు, తమిళం మరియు మలయాళం ప్రేక్షకులకు చేరువ అయిన మార్షల్ ఆర్ట్స్ ముద్దుగుమ్మ పూజా భలేకర్. ఈ అమ్మడు మోడల్ గానే కాకుండా సుదీర్ఘ కాలంగా మార్షల్ ఆర్ట్స్ ఆర్టిస్టుగా కొనసాగుంది. తైక్వాండో లో ప్రావిణ్యం పొందిన పూజా భలేకర్ రామ్ గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన ఎంటర్ ది గర్ల్ డ్రాగన్ సినిమా ద్వారా పరిచయం అయ్యింది. ఈ సినిమాను 40,000 స్క్రీన్ లలో విడుదల చేసినట్లుగా మేకర్స్ ప్రకటించారు. సినిమాలోని యాక్షన్ సన్నివేశాలకు మంచి స్పందన వచ్చింది. నటిగా మంచి భవిష్యత్తు ఈ అమ్మడికి ఉందని అంతా భావించారు. సోషల్ మీడియాలో ఈ అమ్మడి ఫోటోలు రెగ్యులర్ గా వైరల్ అవుతున్నాయి. తాజాగా బికినీ తో ఈ అమ్మడు సర్ ప్రైజ్ చేసింది. లేడీ బ్రూస్ లీ అంటూ పవర్ గర్ల్ అంటూ అభిమానులు పిలుచుకుంటున్న పూజా భలేకర్ కి ముందు ముందు కచ్చితంగా మంచి ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి అంటూ ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సినీ వాయిస్ CINEMA

# సెప్టెంబర్ 27న దేవర రిలీజ్




అనుకున్నట్లే అంతా.. దేవర ఆ డేటుకే.. ఇప్పుడు సెప్టెంబర్ 27వ తేదీన రిలీజ్ చేయనున్నట్లు తాజాగా ప్రకటించారు. పవర్ ఫుల్ పోస్టర్ ను కూడా పోస్ట్ చేశారు మేకర్స్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ పోస్ట్ పోన్.. జూనియర్ ఎన్టీఆర్ దేవర ప్రీ పోన్.. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో ఇదే చర్చ నడుస్తోంది. పవన్ ఏపీ పాలిటిక్స్ లో బిజీ గా ఉండడంతో ఓజీ లేట్ అవుతుందని, దేవర ఇప్పటికే దాదాపు కంప్లీట్ అయిపోవడంతో ముందే వచ్చేస్తుందని వార్తలు వచ్చాయి. ఇప్పుడు అవే నిజమయ్యాయి. ఓజీ విషయం పక్కన పెడితే.. దేవర పార్ట్ -1 మాత్రం ముందే వచ్చేస్తోంది. మాస్ డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కిస్తున్న ఈ సినిమా.. వాస్తవానికి సమ్మర్ కానుకగా ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల దసరా స్పెషల్ గా అక్టోబర్ 10వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు కొన్ని రోజుల క్రితం అనౌన్స్ చేశారు. ఇప్పుడు సెప్టెంబర్ 27వ తేదీన రిలీజ్ చేయనున్నట్లు తాజాగా ప్రకటించారు. పవర్ ఫుల్ పోస్టర్ ను కూడా పోస్ట్ చేశారు మేకర్స్. దీంతో తారక్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయిపోతున్నారు. మేకర్స్ కు థ్యాంక్స్ చెబుతున్నారు. ఇక మేకర్స్ రిలీజ్ చేసిన కొత్త పోస్టర్ వేరే లెవెల్ లో ఉంది. సముద్రం ఒడ్డున యంగ్ టైగర్ ఎన్టీఆర్ బ్యాక్ పోజులో అదిరిపోయేలా కనిపిస్తున్నారు. శత్రువులను ఊచకోత కోస్తున్నట్లుగా పోస్టర్ ను అద్భుతంగా డిజైన్ చేశారు మేకర్స్. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట ఫుల్ వైరల్ అవుతోంది. అయితే దేవర ప్రీ పోన్ తో పవన్ ఓజీ విడుదల వాయిదా దాదాపు ఖాయమైంది. సెప్టెంబర్ 27న దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్ రిలీజ్ చేస్తున్నట్లు ఇటీవల ప్రకటన రాగా.. ఆ మూవీ కూడా పోస్ట్ పోన్ అవ్వనున్నట్లు టాక్. దేవర మూవీ విషయానికి వస్తే.. తీర ప్రాంత నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కిస్తున్నారు కొరటాల శివ. ఆర్ ఆర్ ఆర్ తర్వాత తారక్ నటిస్తున్న చిత్రం కావడంతో పాన్ ఇండియా లెవెల్ లో మంచి హైప్ నెలకొంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ గోవా చుట్టుపక్క ప్రాంతాల్లో జరుగుతోంది. ఇటీవల తన పార్ట్ ను కంప్లీట్ చేసుకున్న తారక్.. హైదరాబాద్ తిరిగొచ్చారు. ఆగస్ట్ ఫస్ట్ వీక్ కల్లా షూటింగ్ కంప్లీట్ చేసి ప్రమోషన్స్ స్టార్ట్ చేయాలనుకుంటున్నారు మేకర్స్. %కాశ్రీంశీ =ఘుం% - పిక్ టాక్ : నాగిని జీరో సైజ్ అందాల విందు ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా యాక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ లోకి ఈ సినిమాతోనే అడుగుపెడుతోంది అమ్మడు. సైఫ్ అలీ ఖాన్, శృతి మరాఠే, ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి ఫియర్ సాంగ్ రిలీజ్ కాగా.. త్వరలోనే సెకండ్ సింగిల్ కూడా విడుదల అవ్వనున్నట్లు తెలుస్తోంది.



# నాగిని అందాల విందు

ఉత్తరాదిన బుల్లి తెర స్టార్ గా గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ మౌనీ రాయ్. ఈ అమ్మడు నటించిన నాగిన్ తో పాటు ఎన్నో సీరియల్స్ సూపర్ హిట్ అయ్యాయి. ఈమె హిందీలో నటించిన కొన్ని సీరియల్స్ సౌత్ లో కూడా డబ్ అయ్యి టెలికాస్ట్ అవ్వడం వల్ల ఇక్కడ కూడా గుర్తింపు దక్కించుకుంది. ముఖ్యంగా ఈ అమ్మడికి బ్రహ్మాస్త్ర సినిమాలో లేడీ విలన్ గా చేయడం వల్ల పాన్ ఇండియా స్థాయిలో నటిగా మంచి గుర్తింపు దక్కింది అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా ఈ అమ్మడు మళ్లీ బిజీ అయ్యేంతగా ఆ సినిమా స్టార్‌డమ్ తెచ్చింది అనేది కొందరు విశ్లేషకుల మాట. ఈ అమ్మడు సినిమాలు మరియు టీవీ షో లతో మాత్రమే కాకుండా రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడంతో పాటు ఆకట్టుకునే స్కిన్ షో మరియు ఔట్ ఫిట్ అందాల ఫోటో షూట్స్ ను షేర్ చేస్తూ ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు బికినీ షో చేసింది. ఇంతకు ముందే ఈ అమ్మడు చాలా సన్నగా ఉండేది. ఈ మధ్య ఇంకా సన్నగా మారిందా అన్నట్లుగా ఈ ఫోటోలు ఉన్నాయి. ఈ ఫోటోల్లో నాగిని ముద్దుగుమ్మ మౌనీ రాయ్ జీరో సైజ్ అందాలు చూపిస్తూ కవ్విస్తుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయి అందాల ఆరబోత చేస్తున్న మౌనీ రాయ్ నాలుగు పదుల వయసుకు చేరువ అవుతున్నా కూడా పాతికేళ్ల పడుచు అమ్మాయి అన్నట్లుగానే ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అందాల విందు చేయడం కేవలం ఈ అమ్మడికే సాధ్యం అన్నట్టు కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

## వైద్య సిబ్బందికి రక్షణ కల్పించలేని

# ప్రభుత్వాలు సిగ్గుపడాలి

**దేశవ్యాప్తంగా వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం చేయాలని సిఐటియూ డిమాండ్**

**అన్ని స్థాయిల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలి**



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** కలకత్తా ఆర్జీకార్ హాస్పిటల్ వైద్య విద్యార్థినిపై అత్యాచారం హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో రామచంద్రపురం మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి ర్యాలీగా రాజగోపాల్ సెంటర్ వద్ద మానవహారం చేసి ధర్నా చేయడం జరిగింది. ఈసందర్భంగా దేశవ్యాప్తంగా వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం చేయాలని, అత్యాచార నిందితులను, నిందితులను కాపాడాలనుకే వారికి కఠిన కారాగార శిక్ష విధించాలని, దేశంలో అన్ని స్థాయిల్లో లైంగిక వేధింపులు నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని నినాదాలు ఇచ్చారు. ఈధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, రామచంద్రపురం సిఐటియు మండల కన్వీనర్ మేడిశెట్టి దుర్గమ్మ, ఆశ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మలక సుభాషిని,జ్యోతి,మిడ్ డే మీల్ నాయకురాలు శత్యవేణి,%ఞా% నాయకురాలు పద్మ,ఆటో నాయకులు సత్యంబాబు మాట్లాడుతూ బెంగాల్ ప్రభుత్వం నిందితులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్న విషయాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నలలో స్పష్టమైందని తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న ఘోరాలు బయటికి రాకూడదనే ఉద్దేశపూర్వకంగానే వైద్య విద్యార్థిని హతమార్చడం కోసం అత్యాచారం చేశారని అనుమానం వ్యక్తం చేశారు.ఆసుపత్రి పై ముక దాడిని ప్రోత్సహించిన రాజకీయ నాయకులను,దాడి చేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.నిర్భయ ఘటన తర్వాత కూడా వేలమంది మహిళలపై అత్యాచారాలు కొనసాగుతున్నాయని,ఈ ఘటనలకు పురుషాధిక్యత కలిగిన భావజాలం కారణంగా నిలుస్తుందని, మహిళలు ఇంటికే పరిమితం అవ్వాలి, ఇలాంటి బట్టలు ఎందుకు వేసుకోవాలి,ఆ టైం కి అక్కడ ఎందుకు ఉండాలి అనే ప్రశ్నలు విధించే వారందరిదీ అత్యాచార నిందితుల మనస్తత్వాలతో సరిపోలుతుందని తెలిపారు.బిల్ కేస్ భాను కేసులో అత్యాచార నిందితులను విడుదల చేసి సన్మానించిన ఘనత బిజెపి నాయకులకే చెందుతుందని,దేశానికి వన్నెతెచ్చిన రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడింది కూడా బిజెపి నాయకులేనని గుర్తు చేశారు.సుప్రీంకోర్టు ఎన్ని చట్టాలు చేసినా అమలు చేసే రాజకీయ నాయకుల మెదళ్లలో విష పూరిత ఆలోచనలు ఉన్నప్పుడు ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారతాయని,అత్యాచార రహిత భారత దేశాన్ని సాధించాలంటే పురుషాధిక్య మతోన్మాద భవజాలంపై నిత్య పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయవరం మండల సీఐటీయూ కన్వీనర్ డి.ఆదిలక్ష్మి సంఘీభావం తెలియచేసారు. అంగన్వాడీ నాయకులు వాసంశెట్టి సూర్య కుమారి, దుర్గ,జహార ,విజయలక్ష్మి ఆశ నాయకులు దేవి,ఓఏ నాయకులు లోవ,మీరా,ఆర్పీ నాయకులు దుర్గ, మిడ్డెమిల్ నాయకులు లక్ష్మి అంగన్వాడీ లు,ఆశ,మిడ్ డే మీల్, విఓఏ,ఆర్ పి లు.ఆటో వర్కర్లు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులుగా జక్కంపూడి

## రాజాను అభినందించిన కోడూరి దంపతులు



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా ను వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులుగా నియమిస్తూ వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారిక పర్యటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మంగళవారం రాజమహేంద్రవరం వైఎస్ఆర్సిపి పార్లమెంటరీ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ దంపతులు రాజాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గూడూరు మాట్లాడుతూ గతంలో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు రాజాను పార్టీకి యువజన విభాగం అధ్యక్షులుగా నియమించారని, రాజా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి గత ఎన్నికల్లో వైఎస్ఆర్సిపికి భారీ మెజారిటీతో అధికారం చేపట్టడానికి తీవ్రంగా శ్రమించారన్నారు. ప్రస్తుత కాలంలో పార్టీ కష్ట కాలంలో ఉందని, జగన్మోహన్ రెడ్డి సరైన సమయంలో రాజాను యువజన విభాగం అధ్యక్షులుగా నియమిస్తూ సరైన నిర్ణయం తీసుకున్నారని అభినందించారు. పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు జక్కంపూడి రాజా నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన

# కార్యకర్తల స్ఫూర్తి పార్టీకి ఆదర్శం



## సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ సిటీ విశ్వంవాయిస్ న్యూస్ :** యువగలం పాదయాత్ర మొదలు, గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అద్భుత విజయం సాధించే వరకు మన టిడిపి సభ్యుల కృషి మరువలేనిదని, వైసిపి అబద్ధపు ప్రచారాలను తిట్టుకొట్టి ప్రజలకు వాస్తవాలను తెలియజేయడంలో మన టిడిపి యాప్ ముందంజలో ఉండడం జరిగిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మన టిడిపి యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీ కంటెంట్ను ప్రజలకు విస్తృత స్థాయిలో షేర్ చేసి టాప్ పెర్ఫార్మర్గా నిలిచిన కాకినాడ సిటీ నియోజకవర్గానికి చెందిన నిత్రబింగి సత్తిబాబు, ఎలమంచిలి శ్రీను యాదవ్, బొచ్చా దాసు, పిర్ల లక్ష్మీ ప్రసన్న, సయ్యద్ అలీ, పెమ్మాడి శ్రీను, గంటి కుసుమకుమారి తదితరులకు కొండబాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మన టిడిపి యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీ కంటెంట్ను ప్రజలకు విస్తృత స్థాయిలో షేర్ చేసి టాప్ పెర్ఫార్మర్గా నిలిచిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు ప్రశంసా పత్రాలను అందించి వారిని మరింత ప్రోత్సహించడం జరుగుతుందని, యువగలం పాదయాత్ర మొదలు గత ఎన్నికల్లో కూటమి అద్భుత విజయం సాధించే వరకు అనేక రకాలుగా పార్టీకి అండగా నిలిచి, వైసీపీ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా సభ్యులను ఎన్నో విధాలుగా కట్టడి చేయాలని చూసినా చివరికి కేసులు పెట్టినా లెక్కచేయకుండా నిజాన్ని నిర్భయంగా సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి రావడానికి కృషి చేయడం జరిగిందని, తనను ఓడించారన్న కక్షతో రాష్ట్ర ఇమేజ్ను దెబ్బతీయడానికి జగన్ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టి ప్రజలకు వాస్తవాలను తెలియజేయడంలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, మీ నిబద్ధతను కష్టాన్ని పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైమ్ వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com